
# కరీంనగర్ వార్త




ఆదివారం 12, ఫిబ్రవరి 2023 16 పేజీలు


## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



2లో..



# ముంచుకొస్తున్న.. ముహూర్తం

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త

ఎన్నేళ్ళగానో ఎదురు చూస్తున్న సుముహూర్తం రానేవస్తున్నది. ఈనెలాఖరుకల్లా అర్హులైన పోడుసాగు దారులకు పట్టాలిస్తా మని స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆరే., అసెంబ్లీలో ప్రకటించేశారు. పట్టా సర్టిఫికెట్లే కాదు.., రైతుబంధు పథకంతో పాటు విద్యుత్ ఇత్యాది వ్యవసాయావసర మౌలిక సదుపాయాలూ అందిస్తామన్నారు. ఆ మేరకు యంత్రాంగం వేగంగా ఏర్పాట్లు చేస్తున్నది. రెవెన్యూ - అటవీ - పంచాయతీరాజ్ - విద్యుత్ - గిరిజనాభివృద్ధి విభాగాలు సంయుక్తంగా కలెక్టరేట్‌లో సమావేశాలు నిర్వహిస్తు న్నారు. మంచిచెడులన్నీ సమీక్షిస్తూ మార్గ దర్శకాలను సిద్ధం చేస్తున్నారు.

2లో...

- ముఖ్యమంత్రి ప్రకటనతో ఏజన్సీలో సందడి
- అటవీహక్కుల చట్ట పరిధిలోనే లబ్దిదారుల ఎంపిక
- కేంద్ర ప్రభుత్వ పెద్దల దేగకన్ను
- ఎఫ్‌సి-22 నిబంధనలు అనివార్యమంటున్న నిపుణులు



2లో..

## 14న కొండగట్టు అంజన్న ఆలయానికి

# సిఎం కేసీఆర్ రాక..?

- నేడు ఆలయ పరిశీలనకు యాదాద్రి ఆర్కిటెక్ట్ ఆనంద సాయి

- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ వెల్లడి

మల్యాల, ప్రభాత వార్త:

ఎన్నో ఏళ్ళుగా గత పాలకుల నిర్లక్ష్యానికి గురై ఆదరణకు నోచుకుని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి ఆధ్యాత్మిక శోభ రానుంది. కొండగట్టు ఆలయానికి సిఎం కేసీఆర్ 100 కోట్లు నిధుల వరాలు కురిపించిన నేపథ్యంలో స్వయనా సిఎం కొండగట్టుకు వచ్చి ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు పర్యటన ఖరారు అయినట్లు తెలిసింది. ఈ మేరకు కొండగట్టు ఆలయ పర్యటనకు సిఎం కేసీఆర్ సుముఖం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అంతేకాకుండా సిఎం కొండగట్టు పర్యటన ఈనెల 14న మంగళవారం ఉంటుందని కూడా చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ శనివారం వెల్లడించారు.

## పోడు భూముల పట్టాలు కేసీఆర్ బిక్ష కాదు...

# ఆదివాసీల హక్కు

**ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**

**సిపిఐఎంఎల్ ప్రజా పంథా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రంగారావు**



9లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** పోడు భూముల పట్టాలు కేసీఆర్ బిక్ష కాదని, అది ఆదివాసీల హక్కని, ఆదివాసీల హక్కును కేసీఆర్ ప్రభుత్వం అవమానిస్తుందని సిపిఐఎంఎల్ ప్రజా పంథా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు.

## విద్యార్థి దశ నుండే సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

- శిక్షణ తీసుకున్న విద్యార్థులు తోటి విద్యార్థులతో పాటు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి
- జిల్లాలోని 60 ప్రభుత్వ పాఠశాలల నుండి 240 విద్యార్థులు, 120 మంది ఉపాధ్యాయులకు సైబర్ నేరాలపై ఆన్లైన్‌లో శిక్షణ
- జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్



16లో..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విద్యార్థి దశ నుండే సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లా ఉమెన్ సేఫ్టీ వింగ్, స్కూల్ ఎడ్యూకేషన్ డిపార్టుమెంటు ఆధ్వర్యంలో శనివారం జిల్లాలలో 60 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 240 మంది విద్యార్థులకు, 120 మంది ఉపాధ్యాయులకు సైబర్ భద్రత శిక్షణతో పాటు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.



2లో..

## ప్రజల్లో చట్టాలపై అవగాహన తీసుకురావాలి

**జగిత్యాల జిల్లా సమన్వయ సమావేశంలో సెషన్స్ జడ్జి నీలిమ**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అందరూ కలిసికట్టుగా ప్రజలకు చట్టాలపై అవగాహన తీసుకురావాలని జిల్లా సెషన్స్ జడ్జి నీలిమ పేర్కొన్నారు.

# 14న కొండగట్టు అంజన్న ఆలయానికి సిఎం కేసీఆర్ రాక..?

మొదటి పేజీ తరువాయి...





రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం ఒకటైన కొండగట్టు మహిమాన్విత అంజన్న క్షేత్రాన్ని యాదాద్రి ఆలయం నమూనాలో తీర్చిదిద్దుతామని, అందుకు 100 కోట్ల నిధులను కేటాయిస్తామని రెండు నెలల క్రితం జగిత్యాలలో జరిగిన సభలో ప్రకటించిన సిఎం తదుపరి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా నిధులను మంజూరు చేస్తున్నట్లు కూడా ఈనెల 7న ప్రభుత్వం ప్రత్యేక జీవో కూడా విడుదల చేశారు. కొండగట్టులో భక్తులకు మెరుగైన వసతులతో పాటు ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా పర్యటక క్షేత్రంగా అభివృద్ధి పరిచేందుకు గాను సిఎం కేసీఆర్ అడుగులు ముందుకు వేశారు. ఆలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, అత్యవసర పనులు గురించి వెంటనే నివేదికలను సమర్పించాల్సిందిగా ఉన్నతాధికారులకు కూడా ఆదేశించడంతో కొండగట్టు అంజన్న క్షేత్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని భావిస్తున్నారు.

**నేడు కొండగట్టుకు యాదాద్రి అర్కిటెక్ట్ ఆనంద సాయి:** కాగా అంజన్నాలయానికి సిఎం 100 కోట్ల నిధులు కేటాయించినందున, ఆలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు దిశా దశ నిర్ధేశం చేసేందుకు గాను, యాదాద్రి ఆర్కిటెక్ట్ ఆనంద సాయి ఆదివారం కొండగట్టుకు పనులతో పాటు మాస్టర్ ప్లాన్ వంటి కార్యాచరణపై ముందుగానే నివేదికలు సిద్ధం చేయనున్నట్లు ఆయన తెలిపారు. దేవాదయ ఉన్నతాధికారులు, కొండగట్టు ఆలయ అధికారులతో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలన కూడా జరుపుతారని తెలిసింది.

**హెలిప్యాడ్ పాంత్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్‌పి భాస్కర్..:** సిఎం పర్యటన అధికారికంగా ఆదేశాలు రానప్పటికి ఏ క్షణామైనా ఖరారు అయ్యే అవకాశం ఉన్నందున జగిత్యాల జిల్లా ఎస్‌పి ఎగ్గడి భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం పోలీస్ అధికారులు సిఎం రాక కోసం బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన జరిపారు. జేఎన్‌టియు సమీపంలో నిర్మించిన హెలిప్యాడ్ కూడా ఆయన పరిశీలించారు. అనంతరం జేఎన్‌టియు గెస్ట్ హౌస్ కొండగట్టు పైన అతిధి గృహం మెట్ల దారి బేతాళ స్వామి ఆవరణ, కొండ పైన గల కార్యాలయ భవనం ఆలయ పరిసరాలను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. ఆయన వెంట జిల్లా ఎస్‌పి భాస్కర్, మల్యాల సిఐ రమణమూర్తి మల్యాల ఎస్ఐ చిరంజీవి ఉన్నారు.

**ఏడాది క్రితం ఇదే హడావుడి..:** కాగా సిఎం కేసీఆర్ గత ఏడాది ఇదే మాసంలో క్రితం కూడా కొండగట్టుకు వస్తారని ప్రచారం జోరుగా సాగింది. సిఎం రాకతో కొండగట్టు అభివృద్ధి సాధ్యమవుతుందని భావించారు. కాగా సిఎం పర్యటన సందర్భంగా అధికార యంత్రాంగం పార్టీ నాయకులు సర్వం సిద్ధంగా ఉన్న సమయంలో చివరి క్షణాల్లో పర్యటన రద్ధయింది. గత రెండు నెలల క్రితం కూడా జగిత్యాల కలెక్టరేట్ ప్రారంభానికి విచ్చేసిన సందర్భంలో కూడా సిఎం కొండగట్టుకు వస్తారని ప్రచారం సాగినప్పటికి, పోలీసులు, అధికారులు హడావుడి చేశారు. ఈనెల 14 న పర్యటన ఉంటుందని ఎమ్మెల్యే ప్రకటన చేయగా ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు ఉండడం గమనార్హం.

# ప్రజల్లో చట్టాలపై అవగాహన తీసుకురావాలి

మొదటి పేజీ తరువాయి...



- జగిత్యాల జిల్లా సమన్వయ సమావేశంలో సెషన్స్ జడ్జి నీలిమ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అందరూ కలిసికట్టుగా ప్రజలకు చట్టాలపై అవగాహన తీసుకురావాలని జిల్లా సెషన్స్ జడ్జి నీలిమ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌గా యాస్మిన్ బాషా,జిల్లా ఎస్పీగా భాస్కర్ ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటి సమన్వయ సమావేశం జిల్లా సెషన్స్ జడ్జి జిమ్ నీలిమ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా, జిల్లా ఎస్పీ భాస్కర్, ఆర్డీవో మాధురి, డిఎస్పీ ప్రకాష్‌లతో ప్రత్యక్ష సమావేశం నిర్వహించారు. రెవిన్యూ పోలీస్‌కు సంబంధించిన పెండింగ్ కేసులను రాజిమార్గంలో తీసుకురావడానికి సహకరించాలని కోరారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన తీసుకురావడానికి అందరూ కలిసి సహకరించాలని కోరారు.



# సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

మొదటి పేజీ తరువాయి...

జిల్లా ఎస్పీ భాస్కర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఈనెల 14న జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టుకు రానున్నట్లు సమాచారం. ఇటీవల కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే. శనివారం సాయంత్రం కొడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్టీయూ కళాశాలలో హెలిప్యాడ్‌ను జగిత్యాల ఎస్పీ భాస్కర్ పరిశీలించారు. ఆదివారం కొండగట్టుకు ప్రముఖ ఆర్కిటెక్ ఆనంద్ సాయి రానున్నారు. కొండగట్టు అభివృద్ధికి ఆనందసాయి మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి వస్తున్నట్లు సమాచారం.

# ముంచుకొస్తున్న ముహూర్తం

(మొదటి పేజీ తరువాయి..)

సిఎం ప్రకటన మేరకు ప్రకటిత తేదీకల్లా ఈ మహత్కార్యం పూర్తికావడం దాదాపు ఖాయం. ఈ పర్యవసానంతో ఏజన్సీలో పండుగ వాతావరణం నెలకొన్నది. 2005-జాతీయ అటవీ హక్కుల చట్టంలోని నిబంధనలకు లోబడి మాత్రమే ఈ లబ్ధిదారుల ఎంపిక తదనుగుణంగా పోడు పట్టాల పంపిణీ ఉంటుందనే విషయాన్ని ప్రత్యేకంగా చెప ్పక్కర్లేదు. ఈ ఆంక్షలతోనే..,ప్రస్తుతం పోడు ఆధారిత గిరిజన కుటుంబాల్లో "ఖేదం-మోదం" రెండూ వ్యక్తమ వుతున్నాయి. లబ్ధిపొందినవారు సంబరాలు చేసుకుంటుంటే.., చట్ట నిబంధనలకు అర్హులు కానివారు మాత్రం డీలాపడిపోతున్నారు. ఈవిషయంలో నూరు శాతం మేలుచేసే అవకాశం ఏ రాష్ట్రానికీ లేనట్లే. ఏజన్సీలో పండుగవాతావరణం నెలకొన్నది. 2005- జాతీయ అటవీహక్కుల చట్టంలోని నిబంధనలకు లోబడి మాత్రమే ఈ లబ్ధిదారుల ఎంపిక తదనుగుణంగా పోడు పట్టాల పంపిణీ ఉంటుందనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ ఆంక్షలతోనే.., ప్రస్తుతం పోడు ఆధారిత గిరిజన కుటుంబాల్లో "ఖేదం-మోదం" రెండూ వ్యక్తమవు తున్నాయి.

**అసంతృప్తిని చల్లార్చే మార్గం కనిపించడంలేదు :**

తాజా పోడు పట్టాల జారీ అనేది బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రతిష్ఠని తెచ్చిపెడుతుందనడంలో సందేహం లేదు. అదే సమయంలో పట్టాలకు నోచుకోనివారిని ఏవిధంగా సముదాయిస్తారనేది కూడా ఇప్పుడు అందరినీ తొలుస్తున్న ప్రశ్న. జాతీయ అటవీ హక్కుల చట్టం-2005 కి లోబడి మాత్రమే పోడుపట్టాల అర్హుల్ని ఎంపిక చేస్తారని ఇప్పటికి చాలాసార్లు చెప్పుకున్నాం. ఇందులో కటాఫ్ తేదీ పెట్టారు. ఈ తేదీకిముందుగా గిరిజనులైతే కనీసం ఒక తరం, గిరిజనేతరులైతే గరిష్ఠంగా మూడు తరాలపాటు, పోడుసాగుపై ఆధారపడి జీవిస్తుంటేనే..,పోడుపట్టాలకు అర్హులౌతారనే విషయం కూడా అందరికీ తెలిసిందే. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిబంధనకు లోబడి మాత్రమే పట్టాలు సిద్ధం చేస్తున్నది. ఇక్కడే సమస్య ఉత్పన్నమవుతుంది. నిజానికి ఇందులో అర్హులు (చట్టం ప్రకారం) 10శాతం ఉంటే..,అనర్హులు 90శాతం ఉన్నారు. సర్కార్ ఏమీచేయలేని పరిస్థితి. ఈనెలాఖరుకి పట్టాల పంపిణీ పూర్తవుతుంది. అటవీహక్కుల చట్టనిబంధనల మేరకు మాత్రమే పట్టాలు జారీ అవుతాయి. "ఫారెస్ట్ కన్సర్వేషన్ రూల్స్-2022" ముల్లుకర్ర సిద్ధంగా ఉన్నది. తన పేద గిరిజనులకు చట్టాలను కాదని ఏదైనా కాస్త మేలుచేద్దామన్నా అవకాశమే లేకుండా పోయింది. అసలు పోడుభూముల సంగతి దేవుడెరుగు.., ఈ రూల్స్ వల్ల ఏజన్సీలో గిరిజనుల పురోగతికే ప్రమాదం వాటిల్లబోతున్నదంటూ జాతీయస్థాయిలో అప్పుడే ఉద్యమాలు మొదలయ్యాయి.

**ఏమిటీ కన్సర్వేషన్ రూల్స్ ?**

ఫారెస్ట్‌కన్సర్వేషన్ ఏక్ట్ (ఎఫ్‌సిఎ)-1998 అనే మనకొక చట్టం ఉన్నది. జాతీయస్థాయిలో అటవీ సంరక్షణకోసం అందులో ఎన్నో మార్గదర్శకాలను పొందుపరిచారు. ఐతే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం దీనిలో అనేక సవరణలు తీసుకొచ్చి, ఈ చట్టం స్వరూపాన్ని-లక్ష్యాన్నే మార్చేశారనే ఆందోళనలు దేశవ్యాప్తంగా మొదలయ్యాయి. 28.06.2022 తేదీన ఆ పాత చట్టానికి మరో ఆకారం తెచ్చి దీన్ని ఫారెస్ట్ కన్సర్వేషన్ రూల్స్(ఎఫ్‌సి)-2022 అని నామకరణం చేశారు. అసలు ఎఫ్‌సిఐ నిర్దేశిస్తున్నదేమంటే, దేశంలో షెడ్యూల్డ్ ప్రాంతాలుగా డిక్లేర్ చేయబడిన చోట్ల అడవుల సంరక్షణకు పెద్దపీట వేయలని. ఎక్కడైనా అడవులను తీసివేయాల్సిన పరిస్థితి వస్తే..,అంటే ఏదేని భారీ పరిశ్రమో లేదా ఇంకేదైనా అభివృద్ధికోసమో "డి-ఫారెస్టయిజేషన్" చేయాల్సి వచ్చే సందర్భాల్లో అందుకు అవసరమైన అనుమతుల అంశంలో ఆ చట్టం కఠినతర నిబంధనలు విధించింది. అటవీభూముల్ని అటవేతర అవసరాలకు ఎట్టిపరిస్థితుల్లోనూ వినియోగించరాదని అందులో కరాకండిగా చెప్పారు. కానీ 2022 ఎఫ్‌సి సవరణ ప్రకారం కనుక చూస్తే అవన్నీ దాదాపు తీసేసినట్లేననే ఆందోళనలను పెల్లుబుకుతున్నాయి. ఎఫ్‌సి రూల్స్ 2022- అండర్‌సబ్‌సెక్షన్ క్లాజ్-బి(2) ఆఫ్‌సబ్‌రూల్ 6 ఆఫ్ 9 ద్వారా అనేక మార్పులు చేయబడ్డాయి. ఎవరైనా బడా పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు పెట్టాలన్నా, లేదా ఇంకేదైనా పెద్దఎత్తున అభివృద్ధి చేపట్టాలన్నా..,అందుకు ఆయా రాష్ట్రప్రభుత్వాల ఆమోదమో, "పెసా" కమిటీల తీర్మానాలో ఏవీ అవసరం లేదని ఈ రూల్స్ వెసులుబాటు ఇస్తున్నాయి. ఎఫ్ఆర్ నిబంధనలేకాదు, మినిస్ట్రీఆఫ్ ఎన్విరాన్‌మెంటు ఫారెస్ట్ అండ్ క్లయిమేట్ ఛేంజెస్ (ఎంఒఇఎఫ్‌సిసి వారి ఆంక్షలతో పాటుగా గిరిజన సంక్షేమానికి ఉపయుక్తమయ్యే 2002-2004- 2014-2017 సంవత్సరాల్లో రూపొందించిన సమస్త నియమాల్లోని ఏ అంశం కూడా..,ప్రస్తుత "డి-ఫారెస్ట యిజేషన్" ప్రక్రియకు ఆటంకం కారాదని ఈ 2022 కన్సర్వేషన్ రూల్స్‌లో బల్లగుద్ది చెప్పడంతో..,అటవీ ప్రాంతాల్లోని గిరిజన సహజ న్యాయసూత్రాలు, వారి హక్కులకు భంగం వాటిల్లబోతున్నదంటూ..,ఇప్పటికే ఒడిసా రాష్ట్రంలో గిరిజన సంఘాలు ఆందోళనలు మొదలెట్టాయి. ఇంతకీ దీన్నిక్కడ ఎందుకు ప్రస్తావిం చాల్సి వస్తున్నదంటే., 2005-జాతీయ అటవీహక్కు ల్లోని నిబంధనలకు అర్హులు కానివారికి సయితం, రాష్ట్ర ప్రభుత్వం ఏదయినా జాలితలచి న్యాయం చేయాలన్నా., ఎఫ్‌సిరూల్స్-2022 అనేది అడ్డుపడుతుంది.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

- అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్‌రెడ్డి

**కరీంనగర్ (ఎడ్యూకేషన్), ప్రభాతవార్త :**

యువత అన్ని రంగాల్లో రాణించి సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి అగ్రగామిగా నిలువాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఫంక్షన్ హాలులో సిబిఎస్సీ పదో తరగతి విద్యార్థులు విడ్కోలు కార్యక్రమాన్ని అల్ఫోర్స్ స్వెమ్ - 2023 పేరుతో నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుండే ఎన్నో విషయాలను తెలుసుకుంటారని, యువత ఉద్యోగాల వైపు దృష్టి సారింపజేసి కుటుంబానికి బాసటగా నిలువాలని సూచిచారు. అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, రష్యా, జర్మనీ, స్వీజర్లాండ్‌లలో విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే నాణ్యమైన విద్యతో పాటు ఉపాధి లక్షణాలను భోదిస్తారని, ఆ భోదనల ద్వారా వారు సంపాదించడం మొదలు పెడతారని అన్నారు. విద్యార్థులందరూ ఎవరికి వారు లక్ష్యాలను వారికి నుగుణంగా ఏర్పాటు చేసుకొని తగిన విధంగా ప్రణాళికలను రూపొందించి ప్రణాళికల ద్వారా విజయాలను నెలకొల్పి మంచి పేరును తెచుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా శాంతియుతంగా రాయాలని చెప్పారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను ఆందోళన చేసైనా పరిష్కరిస్తాం

**- కాంగ్రెస్ నాయకులు**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రాహుల్ గాంధీ జోడో యాత్ర స్ఫూర్తితో రామగుండం కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర ద్వారా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దృష్టికి ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం ఎంతటి ఆందోళనలైనా చేపడుతామని కాంగ్రెస్ నాయకులు ముస్తాఫా అన్నారు. శనివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర స్ఫూర్తి సందేశాన్ని ప్రతీ ఇంటికి చేరవేస్తూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారం కోసం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రామగుండం కార్పొరేషన్ పరిధిలో గడిచిన ఐదు రోజులుగా చేపట్టిన హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర 5వ రోజులుగా 10 డివిజన్లలో విజయవంతంగా కొనసాగిందని



అన్నారు. ప్రజల నుంచి వచ్చిన స్పందనను చూసి ఓర్వలేక అధికార పార్టీ నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని అన్నారు. చేతనైతే ఈ ప్రాంతంలో మిరిచ్చిన హామీలు ఏ ఒక్కటైనా పరిష్కరించారా అని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో కనీసం ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. స్వచ్ఛమైన గాలిని ఓసిపి 5 బ్లాస్టింగ్‌తో దుమ్ము, దూళితో కలుషితమై ప్రజలు రోగాల భారీ పడుతున్నారని, ఎస్‌టిపిలు లేక డ్రైనేజీల వాటర్ నేరుగా గోదావరిలో కలిసి కలుషితం అవుతుందని, కలుషిత వాటర్ సరఫరా చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తింటున్న ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేక పోతాయరని అన్నారు. వీటిపై శ్రద్ధ పెట్టి పరిష్కా రానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఇండస్ట్రియల్ కారిడార్, ఐటి పార్కు వీటి గురించి ప్రతిపక్ష పార్టీగా తాము నిలదీస్తే సమాధానం చెప్పాల్సిన బాధ్యత మరిచి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని, అనవసరంగా విమర్శలకు దిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రానున్న రోజుల్లో రామగుండంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, అప్పుడు మక్కాన్‌సింగ్ ఆధ్వర్యంలో ఈ ప్రాంతాన్ని సమస్య రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. సమావేశంలో గట్ల రమేష్, యుగంధర్, రవి యాదవ్, పంజా శ్రీనివాస్, సతీష్, వినోద్, శ్రీనివాస్, సత్యప్రసాద్ తదితరులున్నారు.

## మున్నూరుకాపులకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలి

*ప్రభాతవార్త, గంగాధర...*



తెలంగాణా రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న కాపులకు ప్రత్యేక గుర్తింపును ఇవ్వాలని మున్నూరు కాపు సంఘం శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కాపుల సంక్షేమ కోసం వేయి కోట్లు కెటాయించాలని కోరారు. రానున్న అసెంబ్లీ ఎలక్షన్‌లలో సమస్యలను ప్రభుత్వం ముందు ఉంచాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రతి మండల, నియోజకవర్గ జిల్లా కేంద్రాలలో కమ్యూనిటి భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం బాధ్యులు దశరథం , రాష్ట్ర నాయకులు ఆరె మహేందర్, నాయకులు మద్దెపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణానికి చెందిన తెలంగాణ కేసరి జర్నలిస్టు రాచర్ల సుమన్ తండ్రి రాచర్ల భూమయ్య ఇటీవల గుండెపోటుతో, రిటైర్డ్ ఆర్టీఓ బచ్చువాల వెంకటరాములు అనారోగ్యంతో మృతి చెందారు. కాగా వారి కుటుంబాలను టీపీసీసీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు తిరుమల గంగాధర్‌గౌడ్, వాసం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*

పట్టణంలోని ప్రముఖ ఆస్పత్రి శివసాయి ఆస్పత్రి 20వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ అపోలో ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఈకో, ఎముకల సాంద్రత, రక్త పరీక్షలు నిర్వహించగా, సుమారు 5వందల మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించుకోగా, వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బోగ శ్రీలత, బోగ శంకర్, కెవి.హరీష్, సురేష్‌గౌడ్, వాసుదేవరెడ్డి, సుబ్రత్ సోరేన్‌లు, శివసాయి, అపోలో ఆస్పత్రుల సిబ్బంది పాల్గొన్నారు.

## బోర్డు సమావేశానికి ఆహ్వానించాలని కోల్ ఇండియాకి దిశా నిర్దేశం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

ఐఎన్‌టియుసి విషయంలో కోల్‌కత్తా హైకోర్టు సంచలన తీర్పు నిచ్చింది. ఐఎన్‌టియుసిని వేజ్‌బోర్డు సమావేశానికి ఆహ్వా నించాలని ఆదేశిస్తూ కోల్ ఇండియా యాజ మాన్యానికి కోల్‌కత్తా హైకోర్టు దిశా నిర్దేశం చేసింది. ఈ నెల 10న కోల్‌కత్తా హైకోర్టు నుంచి కోల్ ఇండి యా స్థాయిలో జరిగే జెబిసిసిఐ వేతన ఒప్పంద సమావేశాలకు ఐఎన్‌టియుసి కూడా ఆహ్వా నించాలని డైరెక్షన్ ఇచ్చింది. దీన్ని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ అధికారికంగా ప్రకటించారు. దీంతో కోల్ ఇండియా స్థాయిలో జరిగే ప్రతీ జెబిసిసిఐ మీటింగ్‌లో ఐఎన్‌టియుసి అవకాశం ఉంటుంది. కోల్ కత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, యూనియన్ శ్రేణులు హర్షం ప్రకటించారు.

## యువత క్రీడల్లో రాణించాలి

*కథలాపూర్, ప్రభాతవార్త*



విద్యార్థులు, యువత విద్యతో పాటూ క్రీడల్లో సైతం రాణించాలని వేములవాడ నియోజకవర్గ బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలోని యువత క్రికెట్ బ్యాట్స్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు గంగారెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో సుందరకాండ పారాయణం

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని బస్టాండ్ రోడ్‌లో గల శ్రీఆంజనేయస్వామి ఆల యంలో 2వ రోజు సుందరకాండ పారా యణం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయ అర్చకులు శ్యాం సుందర్, శ్రీకాంత్‌లు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మెన్ గుంటుక జ్ఞానేశ్వర్, మాజీ ధర్మకర్తలు గాండ్లోజి రాజయ్య, అన్నం హరీష్, సామల్ల గంగనర్సు-నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన బొద్దుల

*సుల్తానాబాద్, ప్రభాతవార్త :*



సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయి గ్రామంలో ముదిరాజ్ సంఘం కులస్తులు నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి విరాళం అందించాలని ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్టల తిరుపతి, సంఘం నాయకుడు కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి మండల జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా వారి కోరిక మేరకు బొద్దుల లక్ష్మణ్ తండ్రి శ్రీ.శే.బొద్దుల నారాయణ జ్ఞాపకార్థం ఆలయ నిర్మాణానికి 25,116రూపాయలను విరాళం అందించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండె వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ల కాంతయ్య, నాయకుడు బొద్దుల వెంకటేశం, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాల్వశ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా చంద్రమౌళి

*కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :*



కాల్వశ్రీరాంపూర్ మండల ప్రెస్ క్లబ్ ఎన్నికలు శనివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా రావి కోటేశ్వర్ లింగం, మండల అధ్యక్షునిగా సోన్నాయి బెంకం చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా అనుముల అనంతరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సిద్దం సదానందం, కోశాధికారిగా శ్రీమంతుల కొండల్, కార్యవర్గ సభ్యులుగా వీరగొని రమేష్ గౌడ్, మేకల మల్లేష్, మెట్టు మధుకర్, బాలే శివప్రసాద్‌లు ఎన్నికైన వారిలో ఉన్నారు. మండల కేంద్రంలో శనివారం రోజున జరిగిన ప్రెస్ క్లబ్ ప్రత్యేక సమావేశంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీకి మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. తోటి పాత్రికేయ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందులకు ప్రెస్ క్లబ్ బలోపేతానికి కృషి చేస్తామని, తోటి పాత్రికేయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కొనసాగుతున్న శ్రీమల్లన్న బోనాలు

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతంలోని శ్రీమల్లన్న స్వామి జాతర ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. మల్లన్న స్వామి పల్లకిసేవను పుర వీధుల గుండా ఊరేగించగా, పెద్ద సంఖ్యలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులతో పాటూ భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ విషయం ఆసెంబ్లీలో ప్రస్తావించాలి

**-సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కకు విన్నవించన రైతు ఐక్య వేదిక నాయకులు**



*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*

వ్యవసాయాధారిత పరిశ్రమ అయిన ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ విషయంను ఆసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాలని కోరుతూ సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్కను హైదరాబాద్‌లో తెలంగాణ రైతు ఐక్య వేదిక నాయకులు శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధికారంలోకి వస్తే 100రోజుల్లో ఫ్యాక్టరీని తెరిపిస్తానని హామీ ఇచ్చిన కెసిఆర్ సిఎంగా పదవి చేపట్టి 8సం.లు గడిచినా ఆ ఊసే ఎత్తకుండా తప్పించుకునే ధోరణిని అవలంబిస్తున్నారాని ఆరోపించారు. 2002సం.లో అప్పటి సిఎం చంద్రబాబు నాయుడుప్రభుత్వం ప్రైవేట్ సంస్థకు అప్పగించగా 2002 నుంచి 2014వరకు ప్రైవేట్ సంస్థ ఆధీనంలో నడుస్తున్న ఫ్యాక్టరీని 2015లో లే ఆఫ్ అని ప్రకటించడంతో రైతులు, కార్మికులు, ఉద్యోగులు రోడ్డున పడ్డారాని తెలిపారు. ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నిరహార దీక్షలు, రాస్తారొకొలు, పాదయాత్ర, అసెంబ్లీ ముట్టడి వంటి ఎన్నో నిరసన కార్యక్రమాలను చేపట్టినప్పటికి రాష్ట్రప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం విచారకరమన్నారు. చెరుకు రైతులు ప్రస్తుతం పంటను 150కి.మీటర్ల దూరంలో ఉన్న కామారెడ్డి తర లించడం ద్వారా రవాణా ఖర్చు బారంగా మారడంతో పాటు టన్నుకు రూ.800 ఖర్చుల భారం మీద పడడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారాని తెలుపగా స్పంది ంచిన భట్టి విక్రమార్క ముత్యం పేట ఫ్యాక్టరీ పునరుద్ధరణ విషయమైన అసెంబ్లీలో ప్రస్తావించి రాష్ట్ర ప్రబుత్వ దృష్టికి తీసుకెళ్తానని రైతు ఐక్య వేదిక నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెరుకు రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటి అధ్యక్షుడు గురిజెల రాజరెడ్డి, రైతు ఐక్య వేదిక నాయకులు న్యావనంది లింబారెడ్డి, పుప్పాల నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

## దివ్యాంగునికి బ్యాటరీ సైకిల్ అందించిన జడ్పీచైర్మన్

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



మండలంలోని దుబ్బపల్లి గ్రామానికి చెందిన తోకల మహేశ్ పక్షవాతంతో నడవలేని స్థితిలో ఉండగా ఇటీవల గ్రామానికి సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్‌రాగా మంత్రిని కలిసి తనకు బ్యాటరీసైకిల్ ఇప్పించాలని కోరగా మంజూరైన బ్యాటరీ సైకిల్‌ను శనివారం జడ్పీచైర్మన్ పుట్ట మధు అందించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమమంత్రిని కలసిన మహేశ్ తన పరిస్తితిని వివరించి ఆదుకోవాలని కోరటంతో వెంటనే మంత్రి బ్యాటరీ సైకిల్‌ను మంజూరు చేశాడని అదేవిధంగా ప్రభుత్వపరంగా ఇంటిస్తలాన్ని కేటాయించాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశాడని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా తాను కలెక్టర్‌తో మాట్లాడి గ్రామంలో ఇంటిస్థలం ఇపి ్పంచేలా కృషిచేస్తానని అదేవిధంగా ఇంటి నిర్మాణం కోసం రూ.3లక్షలు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అంగవైకల్యంతో భాధపడుతున్న మహేశ్‌కు తాము అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నరేశ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, టిఆర్‌ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్, ఆకుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని అభివృద్ధికి ఒక్కసారి అవకాశం ఇవ్వండి

**- పాదయాత్రలో బిజెపి నాయకుడు సునిల్‌రెడ్డి**

*మంథని - ప్రభాతవార్త*



మంథని నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నాయకులు ఏనాడు తాపత్రయపడలేదని కేవలం ఓట్ల కోసమే వారు రాజకీయాలు చేస్తున్నారని ఈ ప్రాంత అభివృద్ధ్ కి ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి కోరారు. ప్రజాచైతన్యయాత్రలో భాగంగా 5వరోజు మంథని నియోజకవర్గంలోని మహా ముత్తారం మండలంలోని కొర్లకుంటలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి కోసం భారతీయ జనతాపార్టీకి ఓట్లు వేయాలన్నారు. ఈ ప్రాంతంలోని పోడుభూముల సమస్యతో పాటు విద్యా వైద్యంకు సంబంధించి శాశ్వత పరిష్కారం కోసం తాను కృషిచేస్తానన్నారు. కాంగ్రెస్‌కు నాలుగుసార్లు అవకాశం ఇస్తే అభివృద్ధి మరిచి పదవులకోసం పాకులాడారని బిఆర్‌ఎస్‌కు ఒకసారి అవకాశం ఇస్తే హత్యారాజకీయాలతో మాయమాటలతో, బహుజనవాదంతో ప్రజలను మోసం చేయటానికి చూసు ్తన్నారని ఆయన అన్నారు. 5వరోజు పాదయాత్ర కొర్లకుంటలో ప్రారంభమై వాజన్‌పలి ్ల, స్థంబంపల్లి, ములుగుపలి ్ల, పోలారం, మహాముత్తారం, యామన్‌పల్లి గ్రామం వరకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో యాత్ర ప్రముక్ వెన్నంపల్లి పాపన్న, ప్రబరి అనిల్‌రెడ్డి,, మండల అధ్యక్షుడు సంపత్, నాయకులు మల్క మోహన్‌రావు పోతరవేన క్రాంతికుమార్, చిలువేరి సతీష్, నాంపల్లి రమేశ్, కోరబోయిన మల్లికార్జున్‌తో పాటు వివిధ వర్గాల వారు పాల్గొన్నారు.

## యోగా శిక్షణ తరగతులు

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఉపా ధ్యాయ శిక్షణ కళాశాలలో యోగా శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యా యి. ఉపాధ్యాయులు శారీరకంగా, మానసికంగా ఆలోచించే విధంగా ఉండా లని, అనేక వ్యాధుల నుంచి దూరం కావడానికి యోగాయే ఏకైక మార్గమని ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ట్రైనీలు, మెడిటేషన్ ప్రాణయామం, సూర్య నమస్కారాలు, యోగా ఆసనాలు వేసి రేపు విద్యార్థులకు కూడా ఈ శిక్షణలో భాగస్వామ్యులు చేయడానికి ఈ ప్రయత్నం చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు రమేష్‌జీ, ప్రిన్సిపాల్ బుర్ర తిరుపతి, అధ్యాపకులు దిలీప్ శర్మ, మధూకర్, గోపీనాథ్, సుజాత, తిరుపతి వర్మ తదితరులున్నారు.

## నారాయణపూర్ కట్ట మరమ్మత్తులు చేసి రైతులను ఆదుకోవాలి

**-- చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

*మల్యాల, ప్రభాత వార్త:*



నారాయణపూర్ రిజర్వాయర్ కట్ట మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేసి ఎండిపోతున్న పంటలను నీరందించి రైతులను ఆదుకోవాలని చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం డిమాండ్ చేశారు. శనివారం ఆయన మల్యాల మండలం బలవంతపూర్ గ్రామంలో ఎండిపోతున్న వరి పంట పొలాలను పరిశీలించారు. భారీ వర్షాల మూలంగా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ కట్ట తెగిపోయి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు మరమ్మత్తు పనులు పూర్తి చేయకపోవడం ప్రభుత్వ తీర్పు నిదర్శమని స్థానిక ఎమ్మెల్యే అసమర్ధతతోనే కట్ట పనులు పూర్తికాక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆయన విమర్శించారు. గంగాధర మండలం మంగపేట, నారయణపూర్, చర్లపల్లి, ఇస్తారుపల్లి గ్రామాలను ముంపు గ్రామాలుగా ప్రకటించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద పరిహారం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. యాసంగి లో రైతులు వేసిన పంటలకు నీరు అందక అన్నదాతలు నష్టాలకు గురవుతున్నారని, నారాయణపూర్ కట్ట మరమ్మత్తులు పూర్తి చేసి పంటలు ఎండిపోకుండా ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించాలని లేకుంటే రైతులతో కలిసి ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి, గంగన్న, కొను లక్ష్మణ్, చొప్పదండి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యపు శంకర్, మండల శాఖ అధ్యక్షులు లక్ష్మినారాయణ, మల్లేశం, లక్ష్మణ్, తిరుపతి, రాజిరెడ్డి, రామాంజనేయులు, శ్రీకాంత్, ఇమామ్, రాయమల్లు పాల్గొన్నారు.

## శాసన మండలి చీఫ్ విప్‌గా భాను ప్రసాద రావు

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్‌గా కరీంనగర్ ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారీ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. భాను ప్రసాద రావు మూడు సార్లు ఎమ్మెల్సీ గా గెలుపొందారు. గతంలో శాసన మండలి విప్‌గా పని చేశారు. భాను ప్రసాద్ రావు నియామకం పట్ల పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితోపాటు బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల పాదయాత్రను జయప్రదం చేయండి

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



గ్రామ పంచాయతీ కార్మికుల పాదయాత్రను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.ముత్యం రావు పిలుపునిచ్చారు. పెద్దపల్లి మండల గ్రామ పంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా పాదయాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం నెలకు 26వేలుగా నిర్ణయించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కేటగిరి ఇవ్వాలని, జీవో నెంబర్ 51ని సవరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలని, దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ పథకాల్లో గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, తదితర డిమాండ్లతో ఫిబ్రవరి 12 నుంచి పాలకుర్తి గ్రామం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల అయిలమ్మ విగ్రహం నుంచి హైదరాబాద్ వరకు ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఖాజా, మండల అధ్యక్షులు మామిడిపల్లి తిరుపతి, మండల నాయకులు అశోక్, మల్లేశం, శ్రీనివాస్, సందీప్, రాజయ్య, రాజేష్, ప్రేమ్, శ్రీకాంత్, ముస్తాఫా, కట్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

జగిత్యాల వార్త

## ఐఎఎస్ పదోన్నతి పొందిన
# అరుణశ్రీకి శుభాకాంక్షలు
### తెలిపిన కాంగ్రెస్ కౌన్సిలర్లు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా పనిచేసిన జల్ద అరుణశ్రీ ఇటీవల బదిలీపై వెళ్లిన వారికి 3 రోజుల క్రితం ఐఎఎస్‌గా పదోన్నతి సాధించిన శుభ సందర్భంగా ఆమెకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు,నాయకులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె నిరంతరం సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ఉన్నత సేవలు అందించారని,వారి పదవి కాలంలో ఇంకా అత్యున్నత స్థాయి పదవులు అధిరోహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు కళ్లెపల్లి దుర్గయ్య,నక్క జీవన్,సిరాజుద్దిన్ మన్సూర్, నాయకులు గాజుల రాజేంధర్,కమలుద్దీన్,అజారుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సర్వీస్ కేసుల్లో ఎస్సీ కమిషన్‌కు అధికారం లేదు: హైకోర్టు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



ఉద్యోగుల సర్వీస్‌కు సంబంధించిన కేసుల్లో ఉత్తర్వులు జారీ చేసే అధికారం జాతీయ ఎస్సీ కమిషన్‌కు లేదని హైకోర్టు స్పష్టం చేసిందని టిబిసి జేఎసి రాష్ట్ర అధ్యక్షుడు,న్యాయవాది హరి అశోక్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ సంస్థలైన టిఎస్‌జెన్ కో, టిఎస్‌ఎస్‌పి డిసిఎల్, ఎన్‌సిడిసిఎల్‌లలో సీనియా రిటీని మెరిట్ ఆధారంగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలో పలు జీవోలు జారీ చేసింది.ఈ జీవోలను సవాల్ చేస్తూ ఎస్సీ,ఎస్టీ,ఉద్యోగుల సంక్షేమ సంఘం జాతీయ ఎస్సీ కమీషన్‌ను ఆశ్రయించింది.వాటిపై జాతీయ ఎస్సీ కమీషన్ యధాతథ స్థితిని విధించింది. దాంతో ఉద్యోగుల సర్వీస్ కేసుల్లో జోక్యం చేసుకునే అధికారం జాతీయ ఎస్సీ కమిషన్‌కు లేదని పేర్కొంటూ ఓసి,బిసి ఉద్యోగుల జేఎసికి చెందిన ప్రతినిధులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ని విచారణ చేపట్టిన జస్టిస్ కె.శరత్ ధర్మాసనం ఉద్యోగుల సర్వీస్ కేసుల్లో జోక్యం చేసుకునే అధికారం జాతీయ ఎస్సీ,ఎస్టీ కమిషన్‌లకు లేదని అంటూ సుప్రీంకోర్టు పలు తీర్పుల్లో చెప్పిన విషయాన్ని గుర్తు చేసింది.ఈ మేరకు ఎస్సీ కమిషన్ ఉత్తర్వులపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసిందని ఉద్యోగుల సమాచారం కోసం హరి అశోక్ కుమార్ తెలిపారు.

## కల్కి యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

*ధర్మపురి,ప్రభాతవార్త :*



ధర్మపురి మండలం,జైన గ్రామానికి చెందిన సౌడం రామన్న అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య ఖర్చులకోసం జైన,కొస్నూర్‌పల్లె గ్రామాలకు చెందిన కల్కి యూత్ సభ్యులు రూ.5 వేలు సాయం అందించారు.రామన్న కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా,చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతుండగా,కల్కి యూత్ సభ్యులు తమ వంతు ఇట్టి సాయం అందించారు.

## కడుపునొప్పితో వెళ్లి
# శవమై వచ్చి..

### -వైద్యం వికటించి యువకుని మృతి
### -ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు
### -కొలనూర్‌లో రాస్తారోకో,రోడ్డు పై బైఠాయింపు
### -మృతుని భార్య తొమ్మిది నెలల గర్భిణీ
### -పోలీసుల అదుపులో ఆర్ఎంపీ వైద్యుడు

*కోనరావుపేట,ప్రభాతవార్త*



కడుపు నొప్పి లేచిందని ఆర్ఎంపీ వైద్యుని వద్దకు వెళ్లితే శవమై వచ్చిందని కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. తల్లిదండ్రులకు ఒకే కొడుకు వారి ఎదుటే మృతి చెందడంతో వారు రోధనలు మిన్నంటిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామ పరిధిలోని హనుమాన్ తండాలో విషాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే హనుమాన్ తండాకు చెందిన లకావత్ తిరుపతి(28)అనే యువకుడు వైద్యం వికటించి మృతి చెందాడు.శనివారం తిరుపతికి తీవ్ర కడుపు నొప్పి రావడంతో చికిత్స కోసం నిమ్మపల్లి గ్రామానికి చెందిన చేపూరి ప్రసాద్‌ను ఆశ్రయించాడు. దీంతో తిరుపతికి వైద్యం చేసిన ప్రసాద్ వికటించడంతో అక్కడిక్కడే కుప్పకులాడు.భయాని గురైనా ఆర్ఎంపీ ప్రసాద్ ప్రైవేట్ వాహనంలో మెరుగైనా చికిత్స నిమిత్తం సిరిసిల్లకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. తమకు న్యాయం జరగాలని కొలనూర్ గ్రామ శివారుల్లో తిరుపతి మృతదేహంతో బాధిత కుటుంబ సభ్యులు రోడ్డు పై బైఠాయించి ఆందోళను దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడి చేరుకోని వారికి నచ్చజెప్పి సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించారు.అనంతరం ఆర్‌పీఎం వైద్యుడు ప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా తిరుపతికి భార్య భారతి తొమ్మిది నెలల గర్భిణీ, ఎనిమిదేళ్ల కొడుకు సున్ని ఉన్నారు. పెద్ద దిక్కు కొల్పోవడంతో ఆ కుటంబం రోడ్డు మీదపడింది. తిరుపతి మృతికి కారణమైనా వైద్యుడు నష్టపరిహారం చెల్లించాలని మృతుని బంధువులు డిమాండ్ చేశారు. పోస్టుమార్టం వద్ద సిరిసిల్ల సీఐ అనిల్‌కుమార్, చందుర్తి సీఐ కిరణ్‌కుమార్, కోనరావుపే ఎస్సై రమాకాంత్‌ల ఆధ్వర్యంలో భారీగా పోలీసులు మోహరించారు.

# కరెంట్ స్తంబాల కోసం రైతుల పైసల్ హాంపట్

### -చందుర్తి సెస్ ఏఈ నిర్వాకం
### -రెండు నెలలైనా పట్టించుకోని సెస్ అధికారులు
### -గ్రామ పంచాయతీ ఎదుట రైతుల ఆందోళన

*చందుర్తి, ప్రభాతవార్త*



పంట పొలాల వద్ద కరెంట్ స్తంభాలు వేసేందుకు రైతులు ఇచ్చిన పైసల్‌ను సెస్ ఏఈ కాజేసిన సంఘటన చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. బండపల్లి గ్రామానికి చెందిన సిరుసు రాములు,పల్లపు కనకయ్యల పంట పొలాలకు నూతనంగా కరెంట్ స్తంబాలు వేయాలని చందుర్తి సెస్ ఏఈ స్రవంతిని ఆశ్రయించారు. దీంతో నూతనంగా కరెంట్ స్తంబాలు కోసం సెస్‌కు రుసుము చెల్లించాలని రైతులకు ఏఈ చెప్పడంతో, అప్పులు చేసి పైసల్ చెల్లించిమని రైతులు ఆరోపిస్తున్నారు. స్థానిక సెస్ హెల్పర్ ద్వారా సిరుసు రాములు రూ.18వేలు, పల్లపు కనకయ్య రూ.24 వేల 500ల నగదును ఏఈ స్రవంతికి చందుర్తి సెస్ కార్యాల యంలో రెండు నెలల కోసం ముట్ట జెప్పామన్నారు. ఇచ్చిన డబ్బులకు ఏఈ ఎలాంటి రశీద్‌లు తమకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు రశీద్‌లు, స్తంబాల కోసం ఏఈని అడుగగా, కొంత సమయం పడుతుందనీ, కరంట్ స్తంబాలు వేస్తామని మాటదాట వేస్తూ వచ్చిందన్నారు.శ నివారం బండపల్లిలో గ్రామపంచాయతీ కార్యాల యంలో గ్రామ సెస్ ప్రతినిధుల ఎన్నిక సందర్భంగా వచ్చిన సెస్ అధికారులను బాధిత రైతులు నిలదీశారు. వీరితో పాటు గ్రామంలో మరింతా బాధిత రైతులు ఉన్నట్లు తెలిసింది. ఈ విషమయై ఏఈ స్రవంతిని వివరణ కోరగా సెస్ ఎన్నికలు ఉన్న సందర్భంగా పనుల్లో అలస్యం చోటు చేసుకుంది. రైతులు ఇచ్చిన పైసలకు రశీద్‌లు ఉన్నాయన్నారు. రైతులు వస్తే రశీద్‌లు అందజేస్తామన్నారు.

## గ్రామపంచాయతీ కార్మిక
# సమస్యలు వెంటనే తీర్చాలి
### - సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి ముత్యంరావు

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్రవెల్లి ముత్యంరావు అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారించాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర గోడ పత్రికలను సిఐటియు నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది విడుదల చేశారు. కేంద్ర,రాష్ట్ర వ్యతిరేఖ విదానాలను నిరసిస్తూ పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 28 వరకు చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్లను ఆవిష్కరించారు.పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కారించాలని ఈ నెల 12 నుంచి 28 వరకు చేపట్టిన పాదయాత్రకు పెద్దపల్లి జిల్లా నుంచి సిఐటియు నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది అధిక సంఖ్యలో తరలి విజయవంతం చేయాలని వారు కోరారు. బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోర్టులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న తీరును మార్చుకోవాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి కనీస వేతనం 25,000 చెల్లించాలని,నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మిట్ చేయాలని,మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని సిబ్బందికి పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద భీమా సౌకర్యాలు కల్పించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి డబుల్ బెడ్ రూమ్‌లు,దళితబంధు పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగచ్చి గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ముత్యం రావు,సిఐటియు మండల అధ్యక్షుడు కలవేన గట్టయ్య, సిఐటియు ప్రధాన కార్యదర్శి దొడ్ల రాజబాబు,సిఐటియు నాయ కులు కాజా చెప్పాలా మహేష్,మెట్టు లక్ష్మణ్,గౌసొద్దీన్, ఖాజా, మహేష్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# లోక్ అదాలత్‌తో కేసులు పరిష్కారం

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

పట్టణంలోని మెజిస్ట్రేట్ కోర్టులో లోక్ ఆదాలత్ ద్వారా సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కారమవుతాయని కోర్టు మెజిస్ట్రేట్ వినిల్ కుమార్ శనివారం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ లోక్ ఆదాలత్ ద్వారా చాలా ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కారం చేసుకోవచ్చని లోక్ ఆదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారం చెల్లించాలి

### -కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



పంట నష్టపోయిన రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆధిక వర్షాల వల్ల వివిధ పంటలలో పంసుపు దిగుబడి తగ్గిందని అలాగే ఆయా పంటలు నష్టపోయాయని తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారంగా కేంద్ర ప్రభుత్వం రూ.400కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.400కోట్లు మొత్తం 8వందల కోట్లు నిధులు ఏర్పాటు చేసి అందజేసి ఆండగా నిలవాలన్నారు. అలాగే పసుపు ధర క్వింటాల్‌కు రూ.15వేల మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# ఆనారోగ్యంతో బాధపడుతున్న కుమారులను చూచి, తట్టుకోలేక తల్లి ఆత్మహాత్య

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన బోదాసు వెంకటేష్ భార్య సోని(26) తమ కుమారులు ఆనారోగ్యంతో భాద పడుతూ ఉండడాన్ని తట్టు కోలేక జీవితంపై విరక్తి చెంది శనివారం చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహాత్య చేసుకున్నట్లు ఎస్సై ఉమాసాగర్ శనివారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం...వడ్డెర కాలనీకి చెందిన బోదాసు వెంకటేష్ బతుకుదెరువు కోసం గత సం.రం గల్ఫ్ దేశం వెళ్ళాడు. కాగా బోదాసు వెంకటేష్-సోని దంపతులకు ఇద్దరు కుమారులుండగా కుమారులు ఆనారోగ్యంతో బాధపడుతున్నారు. ఎన్ని ఆసుపత్రులకు తిరిగి వైద్యం చేయించినా ఎంత ఖర్చు చేసినా పిల్లల ఆరోగ్యం బాగు పడకపోవడంతో సోని జీవితంపై విరక్తి చెంది మనోవేదనతో శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహాత్మ చేసుకుంది. మృతురాలి తల్లి అలకొండ లక్ష్మి (జగ్గాసాగర్) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అంబేద్కర్ యువజన సంఘం మల్లాపూర్ ఆర్గనైజింగ్ సెక్రటరిగా నరేష్

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మల్లాపూర్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరిగా మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన అంబేద్కర్ యూత్ మాజీ అధ్యక్షుడు కోరుట్ల నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్, జిల్లా అధ్యక్షుడు కొంగర పవన్‌బాబుల ఆదేశాల మేరకు జిల్లాప్రధాన కార్యదర్శి ఎర్ర రమేష్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి మగ్గిడి సంతోష్ శనివారం నియమక ఉత్తర్వులను నూతనంగా నియమకమైన నరేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరిగడ్డి పెద్దలు, ఈరాదు మహేష్, సొన్న సతీష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై నిరసనలతో రైతుల సమయం వృధా అవుతుంది

### -కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**



మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో రైతులు విద్యుత్ కోతలను నిరసిస్తూ సబ్‌స్టేషన్ ముందు తలపెట్టిన నిరసన ధర్నా కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు శనివారం హాజరై సంఘీభావం ప్రకటించి రైతులతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ రాష్ట్రం సిద్దించిన తర్వాత అమోదయోగ్యమైన రీతిలో రైతు ఉన్నతికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం దీనికి భిన్నంఠ రైతు సంక్షేమానికి పెద్దపీట వేయాల్సిన పనులు వదిలివేసి రైతుల్లో వ్యవసాయం చేద్దాం అనే అలోచన లేకుండా చేస్తున్నారాని ధ్వజం ఎత్తారు. రైతులకు 24గం.ల కరెంట్ అని చెప్పి కనీసం 6గం.ల నుంచి 07గ.ల వరకు కూడా సమయపాలన లేకుండా విద్యుత్ ఇవ్వడం వలన పంట దెబ్బతిని దిగుబడి తగ్గి రైతు నష్టపోయే ప్రమాదముందన్నారు. యుద్ద ప్రతిపాదికన రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర నుంచి కళ్ళు తెరిచి వ్యవసాయానికి 24గం.ల కరెంట్ అందించాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతుల మీద రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, అధికారులు ఇంత కక్ష సాధింపు చర్యలకు ఎందుకు దిగుతున్నారాన్నదే అర్థం కావట్లేదని విచారం వ్యక్తం చేశారు. రైతు పాదాలు రోడ్లపైకి వచ్చి నిరసనలు ధర్నాలు, రాస్తారోకోలు చేసి అరెస్ట్ అయి పోలీస్ స్టేషన్‌లలో తిరుగుతున్న దుస్థితికి కారణం అయిన బిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా బొంద పెట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. 24గం.ల విద్యుత్ ఇవ్వని పక్షంలో రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ తరుపున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడు తామని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. నాడు నేడు భవిష్యత్‌లో రైతుల బాగుకోసం కృషి చేసే, రైతు హక్కుల కోసం పోరాడేది కేవలం కాంగ్రెస్ పార్టీ అని రైతులకు సూచించారు. ఈ నిరసన పోరు కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు పిడుగు తిరుపతిరెడ్డి, మండలా ధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, రైతులు జడి రవి, కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు బండి ప్రశాంత్, నాయకులు కలికోట విజయ్, ఉస్మాన్, రాజేశ్వర్, రాజరెడ్డి, అందె మారుతి బాపూజీ, మల్లయ్య, రాజరెడ్డి, లింగారెడ్డి, శ్రీనివాస్, హనుమండ్లు, భూమరాజం, తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల ఛలో జగిత్యాల కరపత్రం ఆవిష్కరణ

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



హలో మాల ఛలో జగిత్యాల కరపత్రాన్ని పట్టణంలోని మాల సంఘంలో తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బొల్లం మల్లేషం ఆవిష్కరించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ఈనెల 22న జగిత్యాలలో మాలల సమావేశం ఉందని ఇట్టి సమావేశానికి మాల సంఘ సభ్యులు ఆధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు బొల్లం విజయ్, ప్రధాన కార్యదర్శి రెడ్డి మల్ల సత్యం, కోశాధికారి శ్రీనివాస్, జిల్లా మహిళ అధ్యక్షురాలు దేవి అంజలి, అమ్ముల ప్రవీణ్, బిట్లుగు కార్తీక్, జంగం విజయ్, గోరుమంతుల మారుతి, అరిసె మరళి, పొట్ట లక్ష్మినర్సయ్య, నీరటి చిన్నమల్లయ్య, క్రాంతి కుమార్, శ్రీనివాస్, రవి, శ్యామ్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాల్ 55వ వర్ధంతి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**




గోదావరిఖని శివాజీనగర్‌లోని బిజెపి పార్టీ కార్యాలయంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 55వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జాతీయ వాదం, అంత్యోదయ స్ఫూర్తితో నాటి జన సంగే నేటి భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెందిందని, ఆనాడు వారి ఆశయాలను పునికి పుచ్చుకొని పుట్టిన విధంగా ఒక వాజ్‌పేయి, ఒక అద్వాని, నేటి ప్రధాని నరేంద్రమోడీ వారు చూపిన మార్గంలో దేశంలో సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచకొండ కోటేశ్వర్లు, మిట్టపల్లి సతీష్, కర్రావుల డేవిడ్, మంచికట్ల బిక్షపతి, గుర్రాల సందీప్ కుమార్, అహంకారి భరత్, చిలుక భారతి, చుక్కల రాములు, లంక వినోద్, ఈదునూరి శ్రీకాంత్, మందపల్లి ప్రశాంత్, బుంగ మహేష్‌తదితరులున్నారు.

# నేడు మెట్‌పల్లిలో మహాకరణ మొగశాఖ హార ర్యాలీ

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**



పట్టణంలో శ్రీ సాయి దత్త పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో మహాకరణ మొగశాఖ హార ర్యాలీ నేడు మెట్‌పల్లి కే oద్రం నుంచి ఉదయం 9గం.లకు ర్యాలీగా శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం వరకు వెళ్ళి ఆలయంలో కార్యక్రమం నిర్వహించబడునని మెట్‌పల్లి సేవాదళ్ వ్యవస్థాపకురాలు నారోజు రమాదేవి తెలిపారు. శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమంలో అఖిల పిరమిడ్ వ్యవమస్థాపక బ్రహ్మర్షి పితా మహా పత్రిజి లోక కళ్యాణార్థం ధ్యానం శాకాహారం పిరమిడ్ అమృత శక్తి గురించి శాఖహారం ద్వారా అధ్భుతమైన ఆరోగ్యకరమైన లాభాలను వివరిస్తారాని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, సబ్‌కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, ఎంఆర్‌ఒ, చైర్‌పర్సన్‌లు ముఖ్య అతిథులుగా హాజరవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పిరమిడ్ సేవాదళ్ కన్వీనర్ కొండని అంజయ్య, భీమనాతి సత్యనారాయణలు పాల్గొన్నారు.

# కెసిఆర్ కప్ క్రికెట్ పోటీలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ 2023 పోటీలు కొనసాగుతున్నాయి. శనివారం జరిగిన పోటీలకు పెద్దపల్లి ఎస్ఐ రాజేష్ హాజరయ్యారు. మొదటి మ్యాచ్ చీకురాయి, అప్పన్నపేట జట్లకు మధ్య జరిగింది. రెండవ మ్యాచ్ కొత్తపల్లి, పెద్ద కల్వల జట్లకు మధ్య జరిగింది. ముందుగా ఎస్ఐ రాజేష్ టాస్ వేశారు. ఈ సందర ంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, టిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు కొయ్యడ సతీష్ గౌడ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు యువజన విభాగం నాయకులు, కౌన్సెలర్స్, టిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా తిరుపురం రాంచందర్

## బిసి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులుగా తిరుపురం రాంచందర్ నియామకం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

హైదరాబాద్‌లో బిసి ముఖ్య నాయకుల సమావేశం ఆర్.కృష్ణయ్య ఎంపి ఆధ్వర్యంలో జరిగింది.ఇట్టి సమావేశంలో జగిత్యాల జిల్లా జగిత్యాల పట్టణానికి చెందిన మున్నూరుకాపు కులస్తుడు తిరుపురం రాంచందర్ బిసి సామాజిక కార్యక్రమంలో భాగస్వాములైనందుకు,వివిధ బిసి ఉద్యమాలలో పాల్గొన్నందుకు గాను,బిసిలను చైతన్య పరచి నందుకు, మున్నూరుకాపు సంఘం లో క్రీయాశీలకంగా వ్యవ హరించి నందుకు, కుల సంఘా లను బలోపేతం చేయడంలో ముఖ్యపాత్ర పోషించి నందుకు,విద్యార్థుల సమస్య లపై గళమెత్తి పోరా డినందుకు గాను తిరుపురం రాంచందర్‌ను జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా నియోజకవర్గ అధ్య క్షులుగా



నియమించడ మైనది. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, సూచన మేరకు తిరుపురం రాంచందర్‌ను రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ వీరిని నియమించడం జరిగింది.వీరి నియామకం తేది.2023 ఫిబ్రవరీ 11 నుండి అమలులోకి వచ్చునని రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ తెలియజేశారు.

# జమ్మికుంట " బాద్ షా " తక్కళ్ళపల్లి

-- అభివృద్ధిలో రాజీపడని వ్యక్తిత్వం ఆయన సొంతం
-- అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న జమ్మికుంట మున్సిపాలిటీ
-- పాలకవర్గం సమిష్టి కృషితోనే అభివృద్ధి

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణ అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు నిరూపించారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌గా పగ్గాలు చేపట్టి మూడు సంవత్సరాల కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారు. మున్సిపల్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు పట్టణంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడమే కాకుండా



అధిష్టానంతో ఎప్పటికప్పుడు జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇక్కడి ప్రాంత ప్రజా సమస్యలను వారి దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అభివృద్ధి విషయంలో ఆయన ఇతర పార్టీ నాయకులను సైతం కలుపుకపోయే విధానం గత జమ్మికుంటకు ఇప్పటి జమ్మికుంటకు చాలా వ్యత్యాసం ఉందని, గతం కంటే భిన్నంగా జమ్మికుంటను అభివృద్ధి చేసిన వ్యత్యాసం ఉందని గతం కంటే భిన్నంగా జమ్మికుంటను అభివృద్ధి చేసిన ఘనత మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు కే దక్కుతుందని జమ్మికుంట పట్టణ ప్రజలు చర్చించు కుంటున్నారు. కేవలం రాజకీయ కోణంలోనే కాకుండా మానవతా విలువలు కలిగిన వ్యక్తిగా ఎనలేని గుర్తింపు తెచ్చుకున్నారు. ఆపద అని తెలిస్తే చాలు అక్కడ తన మానవతా హృదయంతో బాధి తులను తనవంతుగా ఆదుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. సాధారణ వ్యవసాయ కుటుం బంలో పుట్టి పెరిగిన ఆయన అంచలంచలుగా ఎదిగి నేడు రాజకీయాల్లో చాలా మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. జమ్మికుంట మున్సి పల్ చైర్మన్‌గా జమ్మికుంట అభివృద్ధి కోసం నిత్యం పార్టీ పెద్దలను కలుస్తూ వారి సహాయాన్ని ఎప్పటి కప్పుడు కోరుతూ జమ్మికుంట మున్సిపాలీటి ని అభివృద్ధి పథంలో



నడిపిస్తూ ఇతర మున్సి పాలిటీలకు ఆదర్శంగా నిలిచారు. జమ్మికుంట పట్టణ అభివృద్ధి కోసం వందలాది కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులను చేపట్టారు. ఆయనకు అండగా పాలకవర్గం అధికారుల సమిష్టి కృషితోనే జమ్మికుంట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. జమ్మికుంటలో నిత్యం పందుల బెడద విపరీతంగా ఉండేది, పందుల తరలింపు విషయంలో స్థానికంగా ఉండే వారితో మాట్లాడి వారికి ప్రభుత్వం తరపున అన్ని సహకారాలు అందించి జమ్మికుంట పట్టణాన్ని శాశ్వతంగా పందుల బెడద నుండి విముక్తి కల్పించారు. నిత్యం జమ్మికుంట వాసులకు అందుబాటులో ఉంటూ వారికి ఎప్పటికప్పుడు మున్సిపల్ చైర్మన్‌గా తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని అనడంలో ఎలాంటి సందేహం లేదు.

## "ప్రజాగోస- బీజేపీ భరోసా"ను విజయవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అవి నీతి, నిరంకుశ, నియం తృత్వ విధానాలను నిరసి స్తూ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ చేపట్టిన "ప్రజా గోస- బీజేపీ భరోసా" కార్నర్ సమా వేశాన్ని విజయ వంతం చేయాలని కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని ఝాన్సీరోడ్ శక్తి కేంద్ర ప్రధాన కూడలిలో నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ పాల్గొనున్నారని, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కోరుట్ల నియోజక వర్గ నాయకులు సురభి నవీన్, జెఎన్.వెంకట్, కౌన్సిలర్లు మొలు మూరి అలేఖ్య రాజమురళి, పెండెం గణేష్, మాడవేని నరేష్, దాసరి సునీత రాజ శేఖర్, పోతుగంటి శ్రీనివాస్, ఇందూరి తిరుమలవాసు, పీసరి నర్స య్య, బొడ్ల రమేష్, నవీన్, ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### దీన్‌దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలు

పట్టణంలోని మాదాపూర్ రోడ్ క్రాసింగ్ వద్ద పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై రైతుల నిరసన

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం వీణవంక, చల్లూరు, గొల్లపల్లి, ఇప్పలపల్లి గ్రామాల మానేరు పరివాహక ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని రైతు సంఘం నాయకులు ధర్నా చేశారు. మానేరు వాగుని నమ్ముకుని పంటలు పండించుకుంటున్న రైతులకు ఇసుక బకాసురులు అనుమతులు ఉన్నయంటూ ఇసుకను తీసుకెళ్ళేందుకు కాంట్రాక్టర్లు రావడంతో అగ్రహించిన రైతులు తమ మానేరు వాగులో నుండి ఇసుకను తరలించే ప్రసక్తి లేదంటూ ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో వెంకట రెడ్డి, కోమల్ రెడ్డి, సమ్మిరెడ్డి తదితర రైతులు ప్రభుత్వం వెంటనే దీనికి స్పందించాలని వీణవంక మండలం తహశీల్దార్ కూడా అతి త్వరగా ఈ క్వారీని చూసి తగిన చర్య తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## డబుల్ బ్రెడ్ రూం డ్రాలో పేరు రానివారికి స్థలం కేటాయించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని అన్ని వార్డు లలో డబుల్ బ్రెడ్ రూం డ్రాలో పేరు రానివారికి ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి 5లక్షలు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ అన్నారు. శనివారం నిర్వహించిన సమావేశంలో సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ముషం రమేష్ మాట్లాడుతూ సిరిసిల్ల అర్హలైన ఉండి డ్రాలో ద్వారా ఎంపిక కాని వారికి స్థలం కేటాయించాలని ఈనెల 13న ఎమ్మార్వో కార్యాలయంలో ధర్నాను విజయవంతం చేయాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చి 9 సంవత్సరాల పూర్తవుతున్న నిరుపెదలకు డబుల్ బ్రెడ్‌రూాలు ఇవ్వలేదని అన్నారు.ఎన్నికల సమయంలో వాగ్ధనాలు తప్ప అమలు చేయడం లేదని ఆరోపించారు.ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి 5లక్షలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కోడం రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి విప్‌గా నియమాకం కావడం పట్ల సంబరాలు

హుజూరాబాద్, ప్రభాతవార్త :



ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమాకం కావడం పట్ల బిఆర్ఎస్ నాయకులు శనివారం సంబరాలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని మరోసారి నిరూపణ అయ్యిందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులతో పాటు పార్టీ పటిష్టతకు ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి పాటుపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు కెసిరెడ్డి లావణ్య, మారెపల్లి సుశీల, తోట రాజేంద్రప్రసాద్, అపరాజ ముత్యంరాజు, సింగిల్ విండో అధ్యక్షులు ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గందె శ్రీనివాస్, పోరెడ్డి శంతన్‌రెడ్డి, సందమల్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల మండలంలో వరి పంటలకు సోకుతున్న అగ్గి తెగులు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలంలో ఈ యాసంగిలో రైతులు వేసిన వరి పైర్లకు కాండం తొలుచు పురుగు, అగ్గి తెగుళ్ళు సోకుతున్నట్లు వ్యవసాయ అధికారులు గుర్తించారు. ఈమేరకు ముత్యంపేట, తక్కళ్లపల్లి గ్రామంలో వరి క్షేత్రాల ఏఈఓలు సందర్శించగా పలు ఊరి వరి పొలాలలో తెగులు గమనించడం జరిగింది. ఇందుకు వాతావరణ పరిస్థితులతో పాటు అధిక యూరియా వాడకం వల్ల వరి పొలాలలో అగ్గి తెగులు సోకినట్లు భావిస్తున్నారు. ఈ తెగులు సోకిన పొలాలలో యూరియాని వేయడం వల్ల తెగులు ఇంకా ఎక్కువ అయ్యే అవకాశం ఉందని, రైతులు వెంటనే ఇలాంటి పొలాలలో యూరియా వాడకం మానివేయాలని వారు సూచించారు. అంతేకాకుండా తెగులు లక్షణాలు గమనించిన రైతులు వెంటనే అగ్గి తెగులు నివారణకు చర్యలు చేపట్టాలని ఇందుకు గాను ఎకరాకు ఐసోప్రోథయోలేన్ 300మి.లీ లేదా ట్రైసైక్లోజోల్ ప్లస్ మ్యాంకోజెట్ 500 గ్రా. లేదా కాసుగామైసిన్ 500 మి.లీ పిచికారి చేయడం ద్వారా అగ్గి తెగులు నివారించవచ్చునని వ్యవసాయ అధికారులు తెలిపారు.

# కోర్టు భవనం, సింగరేణి కార్మికులకు ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వండి

**- రామగుండం సమస్యలను పరిష్కరించండి**

**- అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గంలోని గోదావరిఖని ప్రాంతంలో మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాల, అంతర్గాం, పాలకుర్తి మండల కేంద్రాలలో జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని, ఎన్టీపీసీ బూడిదతో సతమతమవుతున్న కుందనపల్లి గ్రామవాసులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ప్రకటించాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అసెంబ్లీలో కోరారు. అంతేకాకుండా రామగుండం నియోజక వర్గంలోని సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించి సౌకర్యాలు కల్పించాలని సంబంధిత మంత్రులను ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. తన ధ్యాసెప్పుడూ ప్రజా సంక్షేమం పైనేనని, దీర్ఘకాలిక లక్ష్యం రామగుండం నియోజక వర్గ సమగ్ర అభివృద్ధేనని మరోమారు అన్నారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర అసెంబ్లీ సమావేశాలలో తనకిచ్చిన సమయంలో నియోజక వర్గ ప్రజల సమస్యలపై సభ దృష్టికి తీసుకెళ్లడంలో సఫలీకృతం అయ్యారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ సహకారంతో రామగుండం నియోజక వర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అసెంబ్లీ సమావేశంలో కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే చందర్ రామగుండం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరమైన సౌకర్యాల గురించి ప్రస్తావించి, సభ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతోనే సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన వారసత్వ ఉద్యోగాల పునరుద్ధరణ జరిగిందని అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చడానికి మిషన్ భగీరథ ఏర్పాటు చేసి సిఎం



కెసిఆర్ కలియుగ భగీరథునిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. సింగరేణి క్వార్టర్స్‌లో నివాసముంటున్న కార్మిక కుటుంబాల కోసం మిషన్ భగీరథ నీటిని కేటాయించాలని, కొంత కాలంగా పలు సింగరేణి క్వార్టర్లు ఖాళీగా ఉంటున్నాయని, వాటిని శాశ్వతంగా కార్మికులకే కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. యైటింక్లయిన్‌కాలనీలోని తారకరామానగర్, భాస్కర్ రావు నగర్‌లలో గత కొన్నేళ్లుగా సింగరేణి స్థలాల్లో నివాసముంటున్న ప్రజలకు జీవో నెంబర్ 76, 58 ప్రకారం పట్టాలు ఇపన్పించాలని కోరారు. అలాగే కుందనపల్లిలో ఉన్న ఎన్టీపీసీ యాష్ ప్లాంట్ మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వారిని ఇతర ప్రాంతాలకు తరలించాలని కోరారు. ఈ విషయమై కలెక్టర్‌కు పలు మార్లు విన్నవించానని, మంత్రి కెటిఆర్ ఎన్టీపీసీ యాజమాన్యంతో మాట్లాడి, బాధితులకు తగిన న్యాయం చేయాలని, సింగరేణి బొగ్గు గనులు ప్రధాన పరిశ్రమగా ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలని, పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు ప్రయాణ, ప్రయాస తొలుగుతుందని పేర్కొన్నారు.

## జెన్‌పాక్ట్ సంస్థకు ఎంపికైన
# అల్ఫోర్స్ విద్యార్థులు



**కరీంనగర్ (ఎడ్యుకేషన్), ప్రభాతవార్త :** గత నెల 31 టాస్క్ అధ్వర్యంలో నిర్వహించిన జెన్‌పాక్ట్ కంపెనీ జాబ్‌మేళాలలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినిలు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి శనివారం తెలిపారు. జాన్‌పాక్ట్ నిర్వహించిన జాబ్‌మేళాలలో కళాశాలలకు చెందిన గ్రీష్మ (డెటాసైన్స్), అశ్రిత (డెటాసైన్స్), రహత్ ఉన్నీసా బేగం (బిబిఎ కంప్యూటర్స్), షైకానిమ్రా (బిబిఎ కంప్యూటర్స్) విద్యార్థినిలు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టాస్క్ నిర్వహిస్తున్న శిక్షణ, కళాశాలలో ప్రథమ సంవత్సరం నుండే నిర్వహిస్తున్న ప్రత్యేక నైపుణ్య కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ప్రతిభావంతులుగా రాణిస్తున్నారని అన్నారు. వివిధ దేశీయ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికవుతున్నారని తెలిపారు. అనంతరం జాన్‌పాక్ట్ సంస్థకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్, టిపివో డాక్టర్ విజయలక్ష్మి, టాస్క్ జిల్లా సమన్వయ కర్త గంగాప్రసాద్, అధ్యాపకులు అభినందించారు.

# యువ నేతకు దక్కిన అద్భుతమైన అవకాశం





**- ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

**- జోరుగా బిఆర్ఎస్ నాయకుల సంబరాలు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల గుండెచప్పుడు యువనేత ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సిఎం కేసీఆర్ మరోక అద్భుతమైన అవకాశం అందించారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్ గా నియమించింది. యువ నేతకు అద్భుతమైన అవకాశం దక్కడంతో నియోజకవర్గంలో అతని అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభత్వ విప్ గా నాకు బాధ్యతలు అప్పగించిన సిఎం, మంత్రి కేటిఆర్, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కేసీఆర్ నా మీద నమ్మకంతో నాకు ఏ బాధ్యతను అప్పగించిన సమర్థవంతంగా నిర్వహిస్తానని నా విజయానికి వెన్నుదన్నుగా ఉండి కష్టసుఖాల్లో పాలుపంచుకునే హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, శ్రేయాభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో ప్రభుత్వ విప్‌గా అవకాశం కల్పించిన సిఎం కేసీఆర్ కు జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు.

**మిన్నంటిన బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు...:** ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వ విప్ గా ప్రకటించిన సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌కి ధన్యవాదములు తెలిపి గాంధీ చౌరస్తాలో టపాసులు కాల్చి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు, యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రామగుండం మెడికల్ కాలేజీకి సింగరేణి వైద్య కళాశాలగా నామకరణం చేయాలి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఎమ్మెల్యే కాలేజీకి సింగరేణి వైద్య కళాశాలగా నామకరణం చేయాలని రామగుండం ఎమ్మెలే ్య కోరుకంటి చందర్ కోరారు. శనివారం సాయంత్రం రాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడారు. కాలుష్యానికి నిలయంగా ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సిఎం కెసిఆర్ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసి తరగతులు ప్రారంభించారని, రామగుండం నియోజక వర్గ ప్రాంత ప్రజల ఆరోగ్య ప్రదాత ఆయన నిలిచారని అన ఆనరు. నూతనంగా ఏర్పడిన మెడికల్ కళాశాల సింగరేణి సంస్థ నిధులతో ఏర్పాటు జరిగిందని, ఈ మెడికల్ కళాశాలకు సింగరేణి సైన్స్ అండ్ మెడికల్ కాలేజీ అని నామకరణం చేయాలని, సింగరేణి కార్మికుల పిల్లలకు ఈ కళాశాలలో ప్రత్యేక కోటాను అందించాలని కోరారు. మెడికల్ కాలేజీలో సింగరేణి కార్మికులకు ప్రత్యేకమైన వార్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంతో గోదావరి నది నిండుకుండ లాగా మారిందని, పెద్దంపేట వద్ద గల పెద్ద చెరువు కింద 4 వేల ఎకరాల ఆయకట్టు ఉంటుందని అన్నారు. ఈ చెరువులో ఎన్టీపీసీ యాష్ పాండ్ నీళ్లతో ఉండటం మూలంగా ఈ నీరు సాగుకు ఉపయోగకరంగా లేదని, ప్రభుత్వం లింగాపూర్ వద్ద లిఫ్ట్ ఏర్పాఉ చేయాలని కోరారు. లిఫ్ట్ ద్వారా గోదావరి నది నుంచి పెద్ద చెరువును నీళ్లతో నింపినట్లయితే రాయదండి, పాములపేట, లింగాపూర్, పెద్దంపేట గ్రామాల నాలుగు వేల ఎకరాలు సాగుకు రైతులు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య శాఖ మంత్రి హరీష్ రావు సానుకూలంగా స్పందించారు. రామగుండం మెడికల్ కాలేజీకి సింగరేణి సంస్థ పేరు పెడుతామని, సింగరేణి కార్మికుల పిల్లలకు మెడికల్ అడ్మిషన్ల కోటా కేటాయిస్తామని, సింగరేణి కార్మికులకు మెడికల్ కాలేజీలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేస్తామని, వెంటనే ప్రభుత్వ ద్వారా ఉత్తర్వులు జారీ చేస్తామని



# వన్యప్రాణుల వధ..!

**- శివంగాళపల్లిలో మనుపోతు వధించిన వేటగాళ్లు**

**- కరెంట్ షాక్‌తో అటవీజంతుల వేట - మాంసం కుప్పలు వేసి విక్రయాలు**

**- చోద్యం చూస్తున్న అటవీఅధికారులు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** వేటగాళ్ల ఉచ్చులో చిక్కుకొని వన్యప్రాణులు ప్రాణాలు వదులుతున్నాయి. నిత్యం అటవీప్రాంతంలో ఏదో ఒక చోటు అటవీ జంతువును వేటగాళ్ల బలితీసుకుంటున్నారు. ఇదంతా అటవీ అధికారులకు తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగా కోనరావుపేట మండలం శివంగాళపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన పక్కా సమాచారం మేరకు గ్రామ శివారులో గల బొల్లు బండ, దొంగల గుట్ట ప్రాంతంలో కరెంట్ షాక్ పెట్టి వేటగాళ్లు అటవీ జంతువును బలితీసుకున్నారు. వారి పెట్టి ఉచ్చులో చిక్కున్న మనుపోతును చంపి, మాంసం కుప్పలుగా వేసి విక్రయించారు. దట్టమైనా అటవీ ప్రాంతం కావడంతో అటువైపు అధికారులు రారనే ధీమాతో వేటగాళ్లు కరెంట్ షాక్‌లుపెడుతున్నారు. అదేవిధంగా రాత్రి పూట కరెంట్ రావడంతో పొలాల వద్దకు వెళ్లె రైతుల ఆపాయం జరిగితే ఎలా ఉంటుందనీ స్థానికులు ఆరోపిస్తున్నారు. శివంగాళపల్లి ప్రాంతంతో పాటు ధర్మారం, నిజామాబాద్, మల్కపేట. పోతిరెడ్డిపల్లి అటవీ ప్రాంతంలో అటవీ జంతువుల వధ నిత్యం జరుగుతున్నప్పటికి, వాటిని అరికట్టేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వన్యప్రాణులు వేటగాళ్ల ఉచ్చులో చిక్కుకోకుండా కట్టుదిట్టమైనా చర్యలు అధికారులు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈవిషయమై అటవీ అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.



# పోడు భూముల పట్టాలు కేసీఆర్ బిక్ష కాదు... ఆదివాసీల హక్కు

మొదటి పేజీ తరువాయి...




గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం సిపిఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇస్తున్నామనే పేరు మీద కుట్రలకు పాల్పడుతుందని, గిరిజనులకు బిక్ష వేస్తున్నామని ఆదివాసీలను అవమానానికి గురి చేస్తుందని, అటవీ హక్కుల చట్టాన్నీ నీరు గార్చే విధంగా సిఎం కెసిఆర్ ఉపన్యాసం ఉందని, అటవీపై పూర్తి హక్కుల ఉన్న ఆదివాసీలను అవమాన పరిచే విధంగా ప్రజాప్రతినిధుల సంతకాలు ఉండాలని కుట్రలు చేయడం సరికాదని, ఇప్పటికైనా కెసిఆర్ ప్రభుత్వం పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో గానీ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో గానీ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొ ప్రవేశ పెట్టిన బడ్జెట్ కాదని, ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించాలని తాము డిమాండ్ చేస్తున్నామని, కేవలం 45శాతం పేరు పెట్టి ఆది కూడా కొంత మందికే చెల్లించి చేతులు దులుపుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. గోదావరిఖనిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కార్మిక వర్గ దృక్పథంతో పోరాడుతామని, పోరాటాలకు ప్రజలంతా అండగా నిలిచి ఉద్యమాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, రాష్ట్ర నాయకులు జి.రామయ్య, సిపిఐఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య, జిల్లా నాయకులు జి.సత్యనారాయణ రెడ్డి, జూపాక శ్రీనివాస్, తోకల రమేష్, గుమ్మడి వెంకన్న, బి.క్రిష్ణ, ఆడేపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, పెండ్యాల రమేష్, లక్ష్మీ, బి.ప్రసన్న, ఇనుగాల రాజేశ్వర్, మార్త రామన్న, మార్త రాధ, ఎల్లయ్య, మైసయ్య, తీగుట్ల రాములు, బర్పటి మల్లయ్య, తీగుట్ల కనకయ్య, తీగుట్ల శ్రీనివాస్, దేవేందర్, కత్తెరమల్ల నర్సింగ్ తదితరులున్నారు.

# అభివృద్ధి పోటీపడాలి

- పశు బోర్డు తెస్తానని ఇప్పటికి మోక్షం లేదు
- ఇతరులపై మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలి
- జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** అభివృద్ధిలో పోటుపడి ప్రజలకు సేవ చేయాల తప్ప ఒకరిపై విమర్శలు చేయవద్దని జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం జగిత్యాల పర్యటనలో ఎంపి ధర్మపురి అరవింద్ బిఆర్ఎస్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించిన జగిత్యాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.కాంగ్రెస్,బిజెపి నాయకుల తీరు,గురిగింజ తీరుగా ఉందన్నారు.ఎంపి అరవింద్ పార్లమెంట్ సభ్యుడు కానీ వ్యవహారం,బాషా మాత్రం అన్ పార్లమెంటరీ అని,అలాంటి ఎంపి ఉండటం మన నిజామాబాద్ పార్లమెంట్ ప్రజల దౌర్భాగ్యమని అన్నారు.దమ్ముంటే మాతో అభివృద్ధిలో పోటీ పడాలని సవాల్ విసిరారు.కవితక్క హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి జరిగిందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకొని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని జగిత్యాల అభివృద్ధిని చూడాలని ఎంపి అరవింద్‌కు ఆమె హితవు పలికారు.మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వంపై గాని కవితక్క గారిపై చిల్లర వ్యాఖ్యాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. పసుపు బోర్డు తీసుకొని వస్తానని రైతులను మోసం చేసిన దొంగ ఎంపి, మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడం బిజెపి లక్ష్యమని చైర్‌పర్సన్ అన్నారు.ఏనాడు పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై పోరాటం చేయని దొంగ ఎంపి అరవింద్ అన్నారు.రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి మూడో స్థానం ఖాయమని ప్రజలు వారి అబద్దాలను, చెత్త మాటలను తిరస్కరించడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్, కౌన్సిలర్లు సమిండ్ల వాణిశ్రీనివాస్, బండారి రజనీనరేందర్, ఆడువాల జ్యోతిలక్ష్మణ్, మల్లికార్జున్, పిట్ట ధర్మరాజు, బోడ్ల జగదీష్,అల్లే గంగాసాగర్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు, నాయకులు బాలే శంకర్, దూమాల రాజ్‌కుమార్, డిష్ జగన్, తోలిప్రేమ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యపరుస్తున్న పోలీస్ శాఖ, సహకరిస్తున్న ప్రజలు

- గ్రామాలు 9, సీసీ కెమెరాలు 160 - 17గ్రామాలు నిఘా నీడలో ఉండాలనేదే శాఖ లక్ష్యం
- సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ దాస సుధాకర్



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలోని 17గ్రామాలు పూర్తిగా నిరంతర నిఘా నీడలో ఉండాలనేదే పోలీస్ శాఖ లక్ష్యం అని సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ దాస సుధాకర్ అంటున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే వంద శాతం 9గ్రామాల్లో 160 సీసీ కెమెరాలను ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగల్గినామని ఎస్సై అంటున్నారు. మండలంలో జనాభాలో అతి పెద్ద గ్రామాలైన రేకొండ 16, ఇందుర్తి 30, చిగురుమామిడి 16, బొమ్మనపల్లి 22, చిన్న ముల్కనూర్ 20, సుందరగిరి 18, నవాబుపేట 16, కొండాపూర్ 12, ఉల్లంపల్లి 10తో కలిపి ప్రస్తుతానికి 160 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మిగిలిన గ్రామాల్లో కూడా వీలైనంత తొందరలో ఏర్పాట్లు, అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఎస్సై అంటున్నారు. ఇప్పటికే సీసీ కెమెరాలతో చాల వరకు నేరాల రేటు తగ్గ ముఖం పట్టాయని, ప్రతి ఒక్కరిలో సీసీ కెమెరాల భయం నెలకొందని, ఫలితంగా ప్రజల్లో చక్కటి స్పందన వస్తుందని అంటున్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలకు సీసీలు ఒక ఎవిడెన్స్‌గా ఉపయోగపడతాయని, ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన సీసీలను రక్షించేకునే బాధ్యత మనందరిపై ఉన్నదని పోలీస్ శాఖ స్పష్టం చేస్తుంది. ప్రతి మనిషికి ఏదో ఓ సందర్భంలో సీసీ కెమెరాతో కచ్చితమైన ఉపయోగం ఉంటుందని, ఏదైనా కేసులో సాక్షులను ప్రభావితం చేసే సందర్భాలు ఉంటాయేమో కావచ్చు కానీ, సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాలను మాత్రం ఎవరు కూడా మార్చే వీలు ఉండదని పోలీసులు అంటున్నారు. అందుకే శ్రమించి మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 160 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించిన చిగురుమామిడి పోలీసులను, ఎస్సై దాస సుధాకర్‌ను మండల ప్రజలు అభినందిస్తున్నారు.

**17గ్రామాలు నిఘా నీడలో ఉండాలనేదే పోలీస్ శాఖ లక్ష్యం**



చిగురుమామిడి మండలంలోని మొత్తం 17గ్రామాలు నిరంతరం నిఘా నీడలో ఉండాలనేదే పోలీస్ శాఖ లక్ష్యమని, ఇందులో భాగంగా ఇప్పటి వరకు ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో 9గ్రామాల్లో 160సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించ గలిగామని ఎస్సై దాస సుధాకర్ అంటున్నారు. ఇందు కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ అభినందనలు తెలుపుతుందని ఎస్సై అంటున్నారు.

# మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- అణగారిన వర్గాల వారికి అండగా ఉండటమే మాలక్ష్యం
- జడ్పీ చైర్మన్ పుట్ట మధు

**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాలవారికి అణగారిన వర్గాల వారికి అండగా ఉంటూ వారికి చేయూతనందించటమే మాలక్ష్యమని దీనిలో భాగంగానే పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శనివారం స్థానిక రాజగృహలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలసి మెగా జాబ్‌మేళా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పుట్ట లింగమ్మట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 20న మంథని పట్టణంలోని ఎస్ఎల్‌బి గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన మెగా జాబ్‌మేళాను నియోజకవర్గంలోని విద్యార్థులు, నిరుద్యోగులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఏనాడు ఓసీలకు ఎస్సీలకు, ఎస్టీలకు, మైనార్టీవర్గాల వారికి సేవలు చేయలేదని వారి ఓట్లకోసం ఉచితంగా వస్తేవాటిని తమ సేవలుగా చెప్తుకుంటూ ప్రచారం చేసుకుంటాడని ఆయన అన్నారు. మంథని ప్రాంతంలోని విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్దం కావటానికి హైదరాబాద్‌కు చెందిన పిజెఆర్ సంస్థ ఉచితంగా శిక్షణ ఇవ్వటానికి ముందుకు వస్తే దానిని తామే శిక్షణ ఇప్పించామని ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకుంటున్నాడని ఆయన అన్నారు. గ్రూప్ 1,2 శిక్షణ తరగతుల్లో ట్రైనర్ లేకుండానే తరగతులు నిర్వహించటం వారి కపటప్రేమకు నిదర్శనమన్నారు. మంథని నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అగ్రవర్గాలోని పేదలకు సేవలు అందించాలని పుట్ట లింగమ్మ ట్రస్టును ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కరోనాతో మృతిచెందిన వారికి ట్రస్టు ద్వార అంత్యక్రియలు నిర్వహించటం జరిగిందన్నారు. ఈనెల 20న నిర్వహించే జాబ్‌మేళాలో 40కంపెనీల సహకారంతో దీనిని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రతిపేదవాడికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఏర్పాటుచేసిన జాబ్‌మేళాను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్,సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపిపి కొండ శంకర్, బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్, పూదరి సత్యనారాయణగౌడ్,ఏగోలపు శంకర్‌గౌడ్, ఆకుల కిరణ్ పాల్గొన్నారు.



# ఓబి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచకుంటే సమ్మె తప్పదు

- సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి నాయకులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలో పని చేస్తున్న ఓబి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచకుంటే సమ్మె తప్పదని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఏసి నాయకులు అన్నారు. సింగరేణి రామగుండం రీజియన్‌లో ఓబిల్లో పని చేస్తున్న కార్మికుల జనరల్ బాడీ సమావేశం గోదావరిఖని మార్కండేయకాలనీలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్‌లో శాతవాహన మల్టిపుల్ మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, బిజెపి నేత, కార్మిక నాయకుడు కౌశిక హరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టిబిజికెఎస్, సిఐటియు, ఐఎఫ్‌టియుల నుంచి కెంగర్ల మల్లయ్య, వేల్పుల కుమారస్వామి, తోకల రమేష్ పాల్గొని మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా రామగుండం రీజియన్‌లో వేలాది మంది కాంట్రాక్టు కార్మికులు డ్రైవర్లు, హెల్పర్లు, బ్లాస్టింగ్ విభాగాల్లో పని చేస్తున్నారని, వీరికి చట్ట ప్రకారం రావాల్సిన వేతనాలు, ఇతర హక్కులో ఓబి యాజమానులు ఇవ్వడం లేదని అన్నారు. పైగా పని భారం మోపి ప్రమాదాలకు కారణమవుతున్నారని అన్నారు. యాజమాన్యం చేస్తున్న నిర్లక్ష్యం వలన కార్మికులు, వారి కుటుంబాలు నష్టపోతున్నారని అన్నారు. కోల్ ఇండియా జీతాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇవ్వడం లేదని అన్నారు. బోనస్ కూడా చెల్లించడం లేదని, వేతనాలు పెంచాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికే రెండు సార్లు యాజమాన్యానికి నోటీసులు ఇచ్చామని, అయినప్పటికీ యాజమాన్యం దున్నపోతు మీద వర్షం పడిన విధంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఫిబ్రవరి 13 నుంచి 15 వరకు అన్ని ఓబిలల్లో కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్‌లు నిర్వహిస్తామని, యాజమాన్యం దిగివచ్చి వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని, లేకపోతే ఫిబ్రవరి 20వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ముస్త్యాల సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు, బిజెపి నాయకులు మహావాది రామన్న, పున్నం శశి కుమార్, గోపగోని నవీన్ గౌడ్, నిమ్మరాజుల రవి, పాడవేని రాజు, వంశీ క్రిష్ణ, పిసి పటేల్, ఆర్‌విఆర్, సుశీ ఓబి కంపెనీల కార్మికులు పాల్గొన్నారు.



# తుపాకీ రాముడి మాటల కేసీఆర్

**- పంట నష్టంపై పైసా చెల్లించని దుర్మార్గుడు కేసిఆర్ - ప్రతి పేదవాడి ఇల్లుకు 5 లక్షల ఆర్థిక సహాయం - పోడు రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది - దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

హాత్‌సే హాత్ జూడో యాత్రలో భాగంగా శనివారం ఐదవ రోజు హనుమాన్‌తండ, ఇప్పల్‌తండ, ఏనుగల్‌తండా, కొండసముద్రం తండాలలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం వరకు పాద యాత్ర కొనసాగింది. తొలుత నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, ఐసిసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డికి ఆకులతండ వద్ద మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి హనుమాన్ దేవాల యంలో పూజలు నిర్వహించి, వీరతిలకం దిద్ది హారతి ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం పాదయాత్ర కొనసాగిస్తూ పాదాచా రులను, రైతులను పొలాల్లో కూలీలను, పలకరిస్తూ వారి సమస్యలు వింటూ, భరోసానిస్తూ పాద యాత్ర చేసిన దొంతి గ్రామాల్లోకి చేరుకొని గ్రామ కూడలిలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ లంబాడీ లను గిరిజన జాతిలో కలిపి నాలు గు శాతం రిజర్వేషన్ కల్పించి, గిరి జనుల సమగ్ర అభివృద్ధికి తోడ్ప డింది కాంగ్రెష్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఫీజు రియం బర్స్‌మెంట్ కల్పించి దళిత, బడుగు, బలహీన గిరిజన జాతులు ఉన్నత విద్యను అభ్యాసించుటకు కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని, నేడు టిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు ప్రజలకు మోసపూరిత వాగ్దానాలే తప్పా చెప్పిన ఏ ఒక్క వాగ్ధానం నెరవేర్చలేదని దుయ్యబట్టారు. లంబాడీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని పోడు భూములకు పూర్తి స్థాయిలో నేనే కూర్చుని సర్వే చేసి పట్టాలిస్తానన్న కేసిఆర్ నేడు మెలిక పెడుతూ పోడు రైతులను వంచన చేస్తున్నాడని, ధరణి పేరుతో దళిత గిరిజన లంబాడీల భూములను లాక్కునే ప్రయత్నంలోనే కేసిఆర్ ప్రభుత్వం ఉందని, పేదవాడికి కనీసం గూడు కట్టించలేని అసమర్ధ ప్రభుత్వమని, రైతులు పండించిన పంటలను తగు సమయంలో కొనుగోలు చేయకుండా రైతులకు హరిగోస పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక బస్తా ధాన్యానికి తరుగు పేరుతో నాలుగు కిలోలు దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. గత సంవత్సరం జనవరి 12న 2020లో వడగళ్ల వాన కురిసి నర్సంపేట నియోజకవర్గంలోని మిర్చి, మొక్కజొన్న పంటలు దాదాపు 16వేల ఎకరాల్లో పంట కొట్టుకుపోయి నష్టం జరిగితే ప్రచారం కోసం హుటాహుటిన నర్సంపేట ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిని సైతం వెంటపెట్టుకొని పరిశీలన చేసి పేపర్ ఫోజులు కొట్టారు. తప్పా కొరక పెట్టింది ఏమి లేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపాల్ సెక్రటరీ 16 ఎకరాల పంట నష్టం జరిగిందని నిర్ధారించినప్పటికి 13 నెలలు గడిచిన పంట నష్టపోయిన రైతులకు ఒక్క పైసా కూడా నష్టపరిహారం చెల్లించలేని దివాలాకోరు ప్రభుత్వం అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీతో పాటు పోడు భూములను హక్కు పత్రాలు, పట్టాలు ఇస్తామని ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని గతంలో సేద్యం చేసుకునే ప్రతి రైతుకు భూమికి హక్కు పత్రాలు పట్టాలు ఇచ్చామని, రైతులకు సబ్సిడీ ఎరువులు విత్తనాలతో పాటు పనిముట్టు సైతం ఉచిత విద్యుత్ ఇచ్చామని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాజకీయాలకు అతీతంగా అమలు చేశామని కాంగ్రెస్ పాలనను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపెల్లి రవీందర్‌రావు, మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, బీసీ సెల్ చైర్మన్ ఓర్సు తిరుపతి స్థానిక ఎంపిటిసి గంగిడి సాంబరెడ్డి, ఆకులతండ సర్పంచ్ రామునాయక్, నాచినపల్లి సర్పంచ్ మమత, రాజు, ముగింపుర ఎంపిటిసి చీకటి స్వరూప, ఓదెల గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్‌కుమార్, బూర సుమన్‌గౌడ్, వేముల నవీన్‌గౌడ్, ఇస్లావత్ పద్మాబాయి, ఆడెపు రమాదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నేర్పరితనమే భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో నిలబెడుతుంది



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

నేటి నేర్పరితనమే భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో నిలుపుతుందని డా.ఎర్ర విజయ్ కుమార్ డా.లక్ష్మీనారాయణ అన్నారు. నేడు నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి సహకారంతో సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ నర్సంపేట వారు చెన్నారావుపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కెరీర్‌గైడెన్స్ వర్క్‌షాపు సంఘమిత్ర వ్యవస్థాపక అధ్యక్షులు గొంగళ్ల అశోక అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. నర్సంపేట డివిజన్‌లోని యువతీ, యువకులలో ఉన్న ఆసక్తులకు అనుగుణమైన కెరీర్ అవకాశాలు ఏవేవి ఉన్నాయో తెలియ జేయుటకు భారత ప్రభుత్వము, క్రీడా, యువ జన సర్వీసుల శాఖ అధీనంలోని నెహ్రూ యువ కేంద్రం వరంగల్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ డాక్టర్ ఎర్ర విజయ్‌కుమార్, రిటైర్డ్ ప్రిన్సిపాల్, ఉన్నత విద్య, విద్య అవకాశాలు, వ్యక్తిత్వ వికాసం అంశాలపై చర్చించారు. డా.లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వయం ఉపాధి రంగాలపై యువతులతో చర్చించి రాభోయే కాలపు సదావకాశాలను తెలియపరిచారు. అదేవిధంగా లీడ్ బ్యాంక్ కోఆర్డినేటర్ భాస్కరాచారి, విద్యారంగంలో బ్యాంకింగ్ సేవల ఆవశ్యకత, విద్యారుణాలు, బ్యాంకింగ్ రంగంలో ఉపాధి అవకాశాలు, ఫైనాన్స్ లిటరసీ, ప్రజోపయోగకర పథకాల గురించి వివరించారు. సంఘమిత్ర సలహాదారు ఇట్టమల్ల చంద్రయ్య, చిన్నతరహా పరిశ్రమలు కుట్టు పరిశ్రమల ద్వారా యువతులకు ఉపాధి మార్గాలను పొందడం, స్వశక్తితో సమాజంలో ఆర్థిక రంగంలో ఎలా నిలదొక్కుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ జ్యోతి, అధ్యాపక బృందం, సంఘమిత్ర అధ్యక్షుడు తోట రవి, సెక్రటరీ పెండ్యాల రాకేష్, వాలంటీర్లు, రంజిత్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహాయం



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో బాదిత కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన ఎదురబోయిన రేణుక- వీరమల్లు దంపతుల కుమారుడు రవిచరణ్ ఇటీవలే అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు బాదిత కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ ఎంపిపి, మాజీ జడ్పిటిసి జక్క అశోక్, జున్నుతుల రాంరెడ్డిలు ఆదివారం పరామర్శించారు. అలాగే తమవంతు సహాయంగా వారి కుటుంబానికి రూపాయలు పదివేల ఆర్థిక సహాయం అందించి మనోధైర్యం కల్పించారు. వీరి వెంట బీఆర్ఎస్ నాయకులు, వార్డు సభ్యులు బొంత శ్రీనివాస్, రాసమల్ల సతీష్, బండి ఉపేందర్, జున్నుతుల శ్రీధర్‌రెడ్డి, చింతకాయల నరేందర్, ఎదురబోయిన విజయ్ తదితరులు ఉన్నారు.

**ఆటో యూనియన్ ఆధ్వర్యంలో....**

కాగా మండలంలోని జల్లి గ్రామంలో ఆటో యూనియన్ కార్మికులు బాదిత కుటుంబానికి సహకారం అందించారు. గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు వంగపండ్ల పెద్దరాజు కుమారుడు ఇటీవలే అకస్మాత్తుగా మృతిచెందారు. ఈ మేరకు చెన్నారావుపేట ఆటో యూనియన్ అధ్యక్షులు చింత ఉపేందర్, ఉపాధ్యక్షులు వైనాల రాజేష్, కార్యదర్శి ముదురుకోల బిక్షపతి, క్యాషియర్ కందిక శేఖర్‌ల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి రూపాయలు పదివేలు అందించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు ఎండిబాషా, దుడ్డె శోభన్, సభ్యులు గుర్రం బిక్షపతి, చిలుపూరి నగేష్, మాదాసి రాజేందర్, కరెడ్ల రవి, మంచాల భాస్కర్, సింగిరెడ్డి అనిల్ పాల్గొన్నారు.

## కడుపు కోతలపై కన్నెర్రచేసిన జిల్లా వైద్యాధికారి



**నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

అమాయక గర్భిణీ స్త్రీలపై కడుపు కోతలు కోసే డాక్టర్లపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. శనివారం పట్టణంలోని నెక్కొండ రోడ్డులో గల బాలాజీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని స్కానింగ్ మిషన్, ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు అబార్షన్లు చేసి వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్న ఆరోపణలు వస్తున్నాయని ముఖ్యంగా బాలాజీ ఆసుపత్రిలో డాక్టర్ ఈ మధ్యకాలంలో కాసులకు కక్కృత్తిపడి అబార్షన్లు చేస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయన్నారు. పట్టణంలో ఉన్న వైద్యాధికారులు ఇలాంటి సంఘటనలకు పాల్పడితే కఠిన శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోసారి ఇలాంటి ఆరోపణలు రాకుండా చూసుకోవాలని తెలిపారు. ఒక వేళ అబార్షన్లు జరిగినట్లు నిర్ధారణ జరిగితే పిసిపిఎన్‌డిటి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయనతో పాటు జిల్లా ఉపవైద్యాధికారి ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం

**నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



నేషనల్ లోక్ అదాలత్ భాగంగా నర్సంపేట కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్ తాలూకా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ సాయికుమార్ మరియు జూనియర్ సివిల్ జడ్జి పి.శిరీష రెండు బెంచ్‌లను ఏర్పాటు చేసి కేసులను పరిష్కరించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తి సాయి కుమార్ మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులలో ఇద్దరు రాజీ పడితే లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడుతుంది అని ఇట్టి అవకాశాన్ని కక్షిదారులు ఉపయోగించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్ యాదవ్, తాలూక లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్స్ మోటూరి రవి, ఠాకూర్ సునీత, సీనియర్ న్యాయవాదులు తండా సారంగపాణి, షైక్ రహిముద్దిన్, కోడిదెల సంజయ్ కుమార్, పుట్టపాక రవి, సిలువేరు కిరణ్, అంబటి రాజ్ కుమార్, పోలీసు అధికారులు, బ్యాంక్ అధికారులు, పాల్గొన్నారు.

## ఐదేండ్ల బాలికపై అత్యాచారం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

ఐదేళ్ల చిన్నారి బాలికపై అత్యాచారం జరిగిన సంఘటన మండలంలోని ఓ గ్రామంలో శనివారం నెలకొంది. బాదిత కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం పాఠశాలకు సెలువు కావడంతో బాలిక తల్లితో వ్యవసాయ బావివద్దకు వెళ్లిందన్నారు. చెంతనే ఉన్నటువంటి పంట పొలంలో ఓ ప్రబుద్ధుడు బాలికకు చాక్లెట్లు ఇస్తానని తీసుకెళ్లాడన్నారు. అనంతరం అక్కడే బాలికలపై అత్యాచారానికి ఒడిగట్టాడన్నారు. అనంతరం చిన్నారి బాలిక తల్లివద్దకు వచ్చి ఏడుస్తూ మొత్తుకుందన్నారు. ఇదే విషయంపై బాలిక తల్లిదండ్రులు స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారు ఇచ్చిన వ్యక్తిపై సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రజా రైతు వ్యతిరేక బడ్జెట్‌కు నిరసన

**-- బడుగు, బలహీన వర్గాల సమస్యలను వెంటనే పరిష్కారించాలి**

**-- సిపిఎం పార్టీ జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్**

జమ్మికుంట, ప్రభాత వార్త:

బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని సిపిఎం పార్టీ జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్ డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ జోన్ కమిటి ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట స్థానిక గాంధీ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం ప్రజా రైతు వ్యతిరేక బడ్జెట్ పై నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్, కామ్రేడ్ కొప్పుల శంకర్ మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వ ప్రజా సమస్యలను గాలికొదిలి ఓట్ల రాజకీయాలు చేస్తున్నాయని, కేంద్ర బడ్జెట్‌లో రైతాంగానికి పేద బడుగు, బలహీన వర్గాలకు కేటాయింపుల్లో



నిరాశ ఎదురైందన్నారు. సిపిఐ సంస్థకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని 1956 కంపెనీల చట్టప్రకారం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పత్తికి మద్దతు ధరల కోసం 1970 లో సిపిఐ సంస్థను ఏర్పాటు చేసి బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తూ వస్తున్నారు. గత సంవత్సరం కేంద్ర బడ్జెట్‌లో 9300 కోట్లు కేటాయించగా, 2023 బడ్జెట్‌లో కేవలం లక్ష రూపాయలు మాత్రమే కేటాయించడం బిజెపి అనాలోచిత పాలనకు నిదర్శనమన్నారు. పత్తి రైతులు, సంస్థ ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని ఇప్పటికైనా బడ్జెట్‌లో సిపిఐ సంస్థకు 20వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సామాజిక భద్రత కోసం వలసలు ఆపడం కోసం ఆనాడు యూపిఏ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందని మోడీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో పథకానికి నిధులు కోత విధిస్తూ వస్తుందన్నారు. గత సంవత్సరం 60వేల కోట్లు కోత విధిసేనత ఈ సంవత్సరం 30వేల కోట్లు కోత విధించి పథకం ప్రకారం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి మోడీ ప్రభుత్వం పూనుకుందన్నారు. మహిళా సాధికారతకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించక పోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో జోన్ కమిటి సభ్యులు చెల్పూరి రాములు, దాసరి మొగిళి, ఓదెలు, చల్ల కుమార్, రాజకుమారి, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన దుండె రాయమల్లు దశ దిన కర్మ శనివారం నిర్వహించగా, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి పాల్గొన్నారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని ఓదార్చారు. ఆమె వెంట కందుల పోశం, దుండె రాజేందర్, గొర్ల మధూకర్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పోతారం గ్రామ కమిటీ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పోతారం గ్రామ కాంగ్రెస్ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాలతో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బియ్యాని శివ కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవెన సంపత్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షునిగా నర్ర మల్లయ్య, ఉపాధ్యక్షులుగా చింతల అనిల్, బత్తు మల్లేష , ప్రధాన కార్యదర్శిగా చెలుకల కిషన్, కార్యదర్శిగా అడిచర్ల రాజయ్య, కోశాధికారిగా నాంసాని రమేష్, యూత్ కమిటీ అధ్యక్షులుగా నెత్తెట్ల కిరణ్, ఉపాధ్యక్షులుగా నర్ర రవి కుమార్, తమ్మిశెట్టి సనత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా నెత్తెట్ల సుధాకర్, కార్యదర్శిగా సాదుల సదయ్య, కోశాధికారిగా బండ రమేష్‌లను ఎన్నుకున్నారు. కిసాన్ సెల్ అధ్యక్షులుగా బత్తుల రాజయ్య, ఉపాధ్యక్షులుగా కట్ల రాఘవులు, ప్రధాన కార్యదర్శిగా చెల్కల నరేందర్, కోశాధికారిగా నర్ర రాజేష్, బిసి సెల్ అధ్యక్షులుగా గాడిచర్ల శంకర్, ఉపాధ్యక్షులుగా నెత్తెట్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా కట్ల కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండ సమ్మయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నెత్తెట్ల ప్రవీణ్ కుమార్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమండలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గాదం శ్రీనివాస్, మండల నాయకులు చెల్కల జితేందర్, నెత్తెట్ల శ్రవణ కుమార్, నెత్తెట్ల రమేష్, సిరారపు నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల ఓదెలు, చెలుకల కాంతయ్య, నెత్తెట్ల కొమురయ్య తదితరులున్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన మంథని మున్సిపల్ చైర్ పర్సన్


ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి కూతురు అలేఖ్య హేమంత్‌ల వివాహం నేడు జరుగనుంది. ఈ మేరకు వివాహం ముందు రోజు శనివారం జరిగిన సంప్రదాయ వేడుకల్లో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ పాల్గొని అలేఖ్యను ఆశీర్వదించారు. ఆమె వెంట సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి తదితరులున్నారు.

## ప్రేమగీతాల వీడియో సాంగ్స్ షూటింగ్ ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ ఉద్యమకారులు, కవి, గాయకులు, విశ్వ విద్యాలయం పరిశోధన విద్యార్థి మంథని రమేష్ రచన, దర్శకత్వంలో వెన్నెల ఎస్ఎల్‌వి యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రెండు ప్రేమ గీతాలు షూటింగ్‌ను శనివారం ప్రారంభించారు. మంథని నియోజక వర్గంలోని పలు సుందరమైన పరిసర ప్రాంతాలలో షూటింగ్ నిర్వహిస్తున్నట్లు రమేష్ తెలిపారు. కుల కట్టుబాట్లు, మత ఆచారాలు, మూఢ నమ్మకాలతో ఎంతో మంది ప్రేమికులు ఆహుతి అవుతున్నారని, పరువు హత్యలకు గురవుతున్నారని, నేటి యువతరం ప్రేమలో ఉన్నప్పుడు ఎలా ఉన్నారు... ప్రేమ విఫలం కావడంతో ఎలా ఉంటున్నారు... ఏమైపోతున్నారనే అంశంతో ఈ పాటలను షూటింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు పూజా కార్యక్రమాన్ని నిర్వహించి షూటింగ్ ప్రారంభించారు. కాగా ఈ వీడియో సాంగ్స్ చిత్రీకరణలో కెమెరా మెన్‌గా శాంతి రాజ్, ప్రొడ్యూసర్, సింగర్ టేకు సంతోష్, ఫిమేల్ సింగ్ గడ్డం నాగమణి, నటీనటులు వరుణ్ నాని, లయ మౌని, అసిస్టెంట్ శృతిప్ శెట్టి, డ్రోన్ శ్రీను, స్టూడియో కిట్టు వ్యవహరిస్తున్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో శనివారం జరిగిన పలు వివాహ కార్యక్రమాలకు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పంచముఖ ఆంజనేయ స్వామి ద్వాదశ వార్షికోత్సవ వేడుకలు

**-- ప్రత్యేక పూజలు చేసిన ఆలయ చైర్మన్ పొనగంటి మల్లయ్య దంపతులు**

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని మారుతీ నగర్‌లో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ద్వాదశ వార్షికోత్సవ వేడుకలు ఆలయ చైర్మన్ పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఆలయ ద్వాదశ వార్షికోత్సవ వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. వేద పండి తులు, అర్చనలు, అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పొనగంటి మల్లయ్య శారద దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు సమర్పించారు. భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 440 మందికి లోక్‌అదాలత్‌లో జరిమానా

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో గత కొంత కాలంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 440 మంది పట్టుబడ్డారు. వీరిని శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో హాజరు పరచగా, జడ్జి టిఎస్‌పి భార్గవి జరిమానా విధించారు. ముందుగా వీరికి రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ కె.ప్రవీణ్ కుమార్ కౌన్సెలింగ్ ఇచ్చారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వల్ల జరిగే అనర్థాలను వివరించారు. అనంతరం లోక్ అదాలత్‌లో వీరిని హాజరు పరచగా, 440 మందికి 4,56,000 రూపాయల జరిమానాను జడ్జి టిఎస్‌పి భార్గవి విధించారు. మరోసారి మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు పంపిస్తామని హెచ్చరించినట్లు తెలిపారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై డీఎస్పీకి ఫిర్యాదు

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత సంఘాల ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిమాల వేసి హమారా ప్రసాద్ చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కా కుండా హమారా ప్రసాద్‌పై కేసు నమోదు చేసి చట్టరిత్య చర్యలు తీసుకొని కఠినంగా శిక్షిం చాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక్ దళ్ కుమ్రంభీం జిల్లా ఇంచార్జి జాడి దిలిప్‌కుమార్, కౌన్సిలర్ డోంగ్రి సునిల్, బిఎస్ఎస్ అధ్యక్షుడు జాడి శివారం, దుర్గం మోహన్, ఎస్ఎస్‌డి పెంచి కల్‌పేట్ అధ్యక్షుడు సిరిపురం సదాశివ్, దుర్గం తిరు పతి సిర్పూర్ అధ్యక్షులు, పుల్జేలే నాందేవ్, కొబ్ర గడే రవీంద్రనాథ్, డి. విలాస్, శ్రీనివాస్, డోంగ్రి రమేష్, సోగల వసంత్‌రావు, మహుల్కర్ గోవర్ధన్, పుల్జలే విలాస్, పిప్పిరి చరణ్‌దాస్, పెరుగు గణేష్, సొగల దేవాజి, పిల్లల తిరుపతి, బాబులాల్, అంబేద్కర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అనారోగ్యంతో ఉన్న సాగర్ గౌడ్‌కు ఆర్థిక సహాయం

**వాంకిడి,ప్రభాతవార్త :**



వాంకిడి మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన సాగర్ గౌడ్‌కు వాంకిడి ఎంపీపీ ముండే విమలబాయి తనయుడు దీపక్ ముండే రూ. 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. సాగర్ గౌడ్‌ను కరీంనగర్‌కు తరలించి అక్కడ పరీక్షలు జరిపిన అనం తరం సాగర్‌గౌడ్ తల నరాలలో బ్లడ్‌క్లాట్ అయిందని తెలిపారు. ఐదు నుండి ఆరు లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలపడంతో కుటుంబ సభ్యులు ఇప్పటి వరకు రెండు లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో వాట్సాప్ ద్వారా గ్రూప్ సభ్యులకు తెలపడంతో వెంటనే స్పందించి రూ. 5 వేలు ఫోన్ పే ద్వారా అందించడం జరిగింది. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయాలని కుటుంబ సభ్యులు వేటుకుంటున్నారు.

## అందరి సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త :**



జిల్లా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రజల సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమాంత్ సహదేవ్ రావు అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వచ్చిన బోర్కడే హేమంత్ సహదేవ్‌రావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వర్, కలెక్టర్ పరిపాలన అధికారి, వివిధ మండలాల తహసీల్దార్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఇక్కడ సుమారు 8 నెలలపాటు ట్రైనింగ్ కలెక్టర్‌గా పనిచేనని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. త్వరలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వమించి ప్రభుత్వ పథకాలపై దృష్టి సారిస్తానని, పథకాల ఫలాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో చర్యలు తీసుకుంటానని, జిల్లాలో నెలకొన్న సమస్యలు పరిష్కరించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, వివిధ మండలాల తహసీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తోటమాలి సంఘం ఆధ్వర్యంలో సంబరాలు

**బెజ్జూర్,ప్రభాతవార్త :**

బెజ్జూర్ మండల కేంద్రంలో వనివారం తోట మాలి కులస్థులు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ , ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చిత్రపటాలకు క్షరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని మాలీ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చుకున్నట్లు ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఎందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు కృతజ్ఞతలు తెలియజేస్నున్నట్లు వారు తెలిపారు. ఇందుకు తాము ముఖ్యమంత్రికి ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తోటమాలి సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు కొట్రంగి రామకృష్ణ మండల అధ్యక్షుడు ఆదే అశోక్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు కోంద్ర నరేందర్ గౌడ్, నాయకులు జావీద్, అలీ, తోట మాలి సంఘం నాయకులు బాబురావు, అశోక్, గోపాల్, మోహన్, భీమన్న, తిరుపతి, మదునయ్య, రాజు, వెంకటేష్, విలాస్, అంజన్న, నరసింహ పాల్గొన్నారు.

## శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**చింతలమానేపల్లి,ప్రభాతవార్త :**



ఈనెల 19న నిర్వహించే శివాజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆరెకుల సంఘం మండల అధ్యక్షులు తొంబ్రే శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బాలాజీ అనుకోడ రైతు వేదికలో ఆరెకులస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆరెకుల పెద్దలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరెకులస్థుల కోసం ఈనెల 15న హైదరాబాద్‌లో అరెకుల భవన నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి కుల బాంధవులు అధిక సంఖ్యలో హాజరై మన ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటి అధ్యక్షులు, ఆరెకుల జర్నలిస్టులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల సంక్షేమ సంఘం నాయకులు చింతలమానేపల్లి మండల ఎంపిపి డుబ్బుల నానయ్య, ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డుబ్బుల వెంకయ్య, తోంబ్రే బారుతి, ఆయా గ్రామాల కమిటి అధ్యక్షులు, కులస్థులు పాల్గొన్నారు.

## హమారా ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలి

**కౌటాల,ప్రభాతవార్త :**



భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించిన హమారా ప్రసాద్‌ను వెం టనే శించాలని మండ లంలోని బహుజన్ సమా జ్ బౌద్ధ సమాజ్ సమతా సైనిక్‌దళ్, అంబేద్కర్ వా దులు మండల కేంద్రంలో ని రసన తెలియచేశారు. అంబేద్కర్ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలు పొగుడుతుంటే ప్రసాద్ లాంటి మూర్ఖులు మహానీయుని అవమానించడం చాలా బాధాకమని అన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంరతం ర్యాలీగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ప్రసాద్‌పై అట్రాసిటి పీడియాక్టు కేసులు పెట్టాలని ఏఎస్ఐ దేవ్ సింగుకు ఫిర్యాదు చేశారు. అనంరతం అంబేద్కర్ చౌరస్తాలో అమర ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో భారత బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు బండురావ్, సమతా సైనిక్ దళ్, మండల అధ్యక్షుడు బసర్కర్ అశోక్, నేతకాని వమార్ సంఘం మండల అధ్యక్షుడు దుర్గం జానకిరామ్, తాలూకా కోశాధికారి మోహన్‌లాల్, మండల ప్రధాన కార్యదర్శి కొండగుర్ల దేవాజి, ఉపాధ్యాక్షుడు దుర్గ మారుతి, అంబేద్కర్ సంఘం నాయకులు ఉన్నారు.

## నేడే ఉచిత మెగా మెడికల్ క్యాంప్

**కౌటాల,ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని నజరేత్ మిషన్ హాస్పిటల్‌లో నేడు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపు ఉదయం 9 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కుటుంబంలోని అన్ని వయసుల వారికి ఒకేచోట క్యాన్సర్ స్క్రీనింగ్, చిన్న పిల్లలు, స్త్రీల సమస్యలు, చర్మ వ్యాధులు, దంత సమస్యలు, కీళ్ల నొప్పులు, పక్షవాతం, బీపి, షుగర్, ఫిజియోథెరపి అన్ని రకాల క్యాన్సర్ పరీక్షలు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వైద్య పరీక్షలతో పాటు అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా మందులు కూడా అందిస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్

వార్త

## బోదకాలు సర్వే నిర్వహించిన జిల్లా మలేరియా అధికారి

**జైనథ్, ప్రభాతవార్త:**



జైనథ్ గ్రామంలో బోధకాలు సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగా 300 మందికి రక్త నమూనాలను సేకరించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు పరీక్షించడానికి పంపడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రీధర్, గ్రామ సర్పంచ్ దేవన్న, జిల్లా క్షయ, కుష్టు నివారణ అధికారి డాక్టర్ శ్రీకాంత్, జైనథ్ పీహెచ్‌సీ డాక్టర్ నైనత, సూపర్‌వైజర్ వేణు, ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన సత్రంలో 108 శ్రీ హనుమాన్ చాలిసా పారాయణం

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిత్యాన్నదాన సత్రంలో శనివారం 108 సార్లు హనుమాన్ చాలిసా పారాయణం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి మహిళలతో కలిసి 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. గణపతి పూజ అనంతరం ప్రతీ శని, మంగళవారాల్లో హనుమాన్ చాలిసా విన్న, పారాయణం చేసినా మనసుకు ప్రశాంతత కల్గించే ఏకైక భక్తి గురుస్వామి అంజన్న స్వామి దేవుడిని పూజిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, శివమల్లన్న ఆలయ చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు మామిడాల మమత, బ్రాహ్మణ సంఘం అధ్యక్షురాలు విజయరాణి, ఆయల భజన కమిటి సభ్యులు, భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాలికులస్థులను ఎస్టీజాబితాలో చేర్పిస్తామని తీర్మానం చేయడంపై హర్షం

**కెరమెరి,ప్రభాతవార్త :**



మాలి కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్పి స్తామని అసెంబ్లీ సమా వేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ ఏకగ్రీవంగా తీర్మానం చేయ డం పట్ల మాలీ సంఘం హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలి పారు. ముఖ్యమంత్రి కేసిఆర్, ఉమ్మడి ఆది లాబాద్ శాసన సభ్యులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపులే సంక్షేమం కెరమెరి మండల అధ్యక్షులు కావుడే తులసిరాం, ఉపాధ్యాక్షులు ఆదే శ్యామ్‌రావు, ప్రధాన కార్యదర్శి వడై సుభాష్, ప్రచార కార్యదర్శి వడై సోమ, కన్వీనర్ ఆదే మనోహర్, కోశాధికారి చందు, సభ్యులు నగోసే పోశెట్టి, కార్యవర్గ సభ్యులు మోహర్లె భీంరావు, ఆదే శంకర్, ఆదే నాగేష్, వసాకి శంకర్, రాష్ట్ర కార్యదర్శి శెండె నారాయణ, డివిజన్ ప్రధాన కార్యదర్శి లెండుగురే బాలాజి, జిల్లా కమిటి సభ్యులు నగోసె శివరాం పాల్గొన్నారు.

## అధికారిక చరవాణి నెంబర్ మార్పు

**దహెగాం,ప్రభాతవార్త :**

దహెగాం మండలంలోని స్థానిక ప ఓలీస్ స్టేషన్ వద్ద గతంలో ఉన్న ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440795058 ఇకపై పనిచేయదని ప్రజలందరూ గమనించాలని అన్నారు. 11వ తేదీ శనివారం నుండి ఎస్ఐ అధికారిక చరవాణి నంబర్ 8712670537 అందుబాటులో ఉంటుందని ఎస్ః తెలిపారు. చేయాలని కోరారు.

# పకడ్బందీగా పోలీసు ఎంపిక ప్రక్రియ నిర్వహణ

**- జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి**



ఆదిలాబాద్, ప్రభాతవార్త: జిల్లాలో కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు రెండ విడత శారీరక దేహదారుఢ్య పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి 17వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేహ దారుఢ్య పరీక్షలకు సంబంధించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా గత నెలలో చేసిన శారీరక దేహదారుఢ్య పరీక్ష ప్రక్రియ అనుభవంతో ఈసారి ఎంపిక ప్రక్రియను మరింత పకడ్బందీగా ఏర్పాట్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో గల పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీసు కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు శారీరక దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

ఆదిలాబాద్ వార్త

## సుంకిడి బీసీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని సుంకిడి గ్రామంలో బీసీ సంఘం నూతన గ్రామ కమిటీని ఆ సంఘం నాయకులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు కొత్తపెల్లి అశోక్, అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భీమనవేణి ఆశన్న యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుంటుకు నవీన్, కోశాధికారిగా గెల్లా శశికాంత్ యాదవ్, ప్రచార కార్యదర్శిగా బొర్రన్నతో పాటు 30 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీతో పాటు బీసీ సంక్షేమ సంఘం తలమడుగు మండల నాయకుల మేకల రవికాంత్ యాదవ్‌ను సుంకిడి బీసీ సంఘం నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు మేకల రవికాంత్ యాదవ్, సర్పంచ గెల్ల మహేందర్ యాదవ్, ఎంపీటీసీ వెంకన్న యాదవ్, బీసీ సంఘం నాయకులు మేకల వెంకన్న, గడ్డం దేవారెడ్డి, రాజమల్లు, యాదగిరిగౌడ్, ఆశన్న యాదవ్, విలాస్ యాదవ్, పురుషోత్తం, సాయిలింగి, పల్లి(బి) గ్రామ కమిటీల అధ్యక్షులు తోట ప్రమోద్, శ్రీనివాస్, రాగి రాంకిషన్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలను చైతన్యం పర్చాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని జడ్పీటీసీ ఆర్క పుష్పలత అన్నారు. శనివారం ముత్నూర్ గ్రామంలో నిర్వహించిన శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్‌కు రాథోడ్ రితేష్, హరి నాయక్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోపాల్‌సింగ్, కో కన్వీనర్ నందిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజలింగం, శివకుమార్, బాలాజీ, దిలీప్ మోరే, మస్కే రాజవర్ధన్ పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వాదించిన ప్రముఖులు

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన సులోచన, మాజీ వార్డు మెంబర్ కుమారుడు వివాహానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీఓ అధ్యక్షులు అజ్మీరా శ్యామ్ నాయక్ హాజరయ్యారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హెచ్‌కేజీఎన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన మరో వివాహానికి ఏఆర్ఎస్ చిరుకానుకను అందించారు.

## తలమడుగులో కబడ్డీ పోటీలు ప్రారంభం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండల కేంద్రంలో శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రాహ్మోత్సవాలు శుక్రవారం రోజు నుంచి గ్రామస్తులు ఘనంగా నిర్వహించుకుంటున్నారు ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా కబడ్డీ పోటీలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈపోటీలకు గాను మొదటి బహుమతి బోథ్ ఎమ్మెల్మే రాథోడ్ బాపురావు రూ.31,116, రెండో బహుమతి జిల్లా బీఆర్ఎస్ నాయకులు పిడుగు సంజీవరెడ్డి రూ.20,116, స్థానిక సర్పంచ్ కళ్లెం కరుణాకర్‌రెడ్డి రూ.10,116 బహుమతులను ఇవ్వడం జరిగింది. కబడ్డీ పోటీల ప్రారంభాన్ని శనివారం బోథ్ ఎమ్మెల్యే తనయుడు యువ నాయకుడు విశ్వజిత్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై వెంకటేశ్వర స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజ నిర్వహించారు. కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ చంటి , ఉప సర్పంచ్ సత్యపాల్, వీడీసీ చైర్మన్ రవి, ఆలయ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, శ్రీకాంత్, బీఆర్ఎస్ బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, జిల్లా నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సూర్య ప్రకాష్, మండల నాయకులు ప్రకాష్, ప్రశాంత్, రాజేశ్వర్, శ్రీకాంత్, శేఖర్, నారాయణ గ్రామస్తులు రత్నాకర్‌రెడ్డి, అభిరాంరెడ్డి, వెంకటేష్, సంతోష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జైనథ్, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర నాయుకురాలు చిట్యాల సుహాసినిరెడ్డి అన్నారు. మండలంలోని తరడో, నిరాల గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా జరిగిన శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని కేంద్ర ప్రవేశ పెట్టిన పలు పథకాలను తెలంగాణ ప్రజలకు అందకుండా అడ్డుకుంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు రాందాస్, ఉపాధ్యక్షులు రమేశ్, మండల ప్రధాన కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి, నిరాల ఎంపీటీసీ చంద్రకాంత్, యువ మోర్చా నాయకులు రాకేష్‌రెడ్డి, శక్తి కేంద్రాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## అర్లి(కె)లో పశువైద్య శిబిరం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని అర్లి(కె) గ్రామంలో పశువులలో నివారణ చికిత్స శిబిరాన్ని శనివారం పశువైద్యాధికారి డాక్టర్ దూద్‌రామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ వారు ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కిష్టన్న, ఎంపీటీసీ సుస్మిత రమేశ్‌రెడ్డి, జడ్పీటీసీ గణేష్‌రెడ్డి, ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, వెంకటస్వామి, వైద్య సిబ్బంది సౌమ్య, విజయ్, సాయి గంగన్న పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రముఖులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాష్ట్ర మాజీ డెయిరీ చైర్మన్ లోక భూమారెడ్డి, నేరడిగొండ జడ్పీటీసీ అనిల్ యాదవ్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు స్థానిక సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు సంజీవరెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్, రత్నాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీకాంత్, తిరుమలగౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

తాంసి, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన రజనీ కాంత్‌రెడ్డి గత కొన్ని రోజుల నుంచి గుండెపోటు సమస్య తో బాధ పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న నేరడిగొండ మండల జడ్పీటీసీ అనిల్‌జాదవ్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. రజనీకాంత్‌రెడ్డికి మనో ధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట సర్పంచ్ కృష్ణ, శాంతాపూర్ సర్పంచ్ తిరుమలగౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రావు, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, భీంరావు నారాయణ ఉన్నారు.

## పీఏసీఎస్ సీఈఓ అకాల మృతి బాధాకరం

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఉట్నూర్ మండల పీఏసీఎస్ సీఈఓ పూరి వెంకటి అకాల మృతి బాధాకరమని ఉట్నూర్ మండల వైసన ఎంపీపీ డి. బాలాజీ , బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు డి. ప్రభాకర్ , టీఆర్ఎస్‌వీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ అన్నారు. పూరి వెంకటి శుక్రవారం సాయంత్రం ఉట్నూర్ మండలంలోని ఎంద గ్రామంలో ఆకస్మాత్తుగా మృతి చెందారు. దీంతో వారు శనివారం ఉదయం ఎంద గ్రామానికి వెళ్లి పూరి వెంకటి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# నకిలీ ఆగేది ఎన్నడు, రైతు బాగుపడేది ఎప్పుడు

## -అన్నదాతను ఆదుకునేది ఎవరు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



ఎన్ని చట్టాలు చేసిన, ఎంత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిన నకిలీ బెడద మాత్రం తప్పడం లేదు. రైతులు మోసగాళ్లను నమ్మి నిషేధిత నకిలీ విత్తనాలతో సాగు చేసి నష్టాల ఊబిలోకి నెట్టబడి చేసిన అప్పులు తీరక ఎంతో మంది అన్నదాతలు కుటుంబ భారం మోయలేక, పరువును పోగొట్టుకోలేక తనువును చాలించిన సందర్భాలు కోకొల్లలు నిషేధిత పత్తివిత్తనాలు అమ్మే అలాంటి దలారులు, మోసగాళ్ళు ఈ రోజు పట్టుబడటం కోత్తేమికాదు. అన్నదాతలే అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలియజేస్తున్నారు. అందులో భాగంగానే, ఈ రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన సిపి టాస్క్ ఫోర్స్ పోలీసులు నిషేధిత పత్తి విత్తనాలను పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఇద్దరు పరారీలో ఉన్నారు. వీరితో పాటు 5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు, మహేంద్ర బొలేరా, టాటా విస్టా కారు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వేళ్తే కల్తి, నకిలీ విత్తనాల రూపుమాపి రైతుకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు, ఆదేశాలకు అనుగుణంగా రైతులను నట్టేట ముంచుతున్న నకిలి విత్తనాల సరఫరా జీరో స్థాయికి తీసుకురావడం, సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా రామగుండం పోలీసు కమిషనరేట్ సిపి టాసన్క ఫోర్స్ బృందాలు, స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పని చేయడం జరుగుతుందని దానిలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచి ర్యాల జోన్‌లోని తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల తాండూర్ గ్రామ శివారు నుండి కొంత మంది భారత ప్రభుత్వ ఉత్తర్వు నం.6-2/2017-ఎస్‌డి 4(పిటి) నిబంధనలను ఉల్లంఘిస్తూ నిషేధిత(బిటి-3) నకిలీ పత్తి విత్తనాలు రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సిపి టాస్క్ పోరన్స ఇన్స్‌పెక్టర్ అశోక్ కుమార్, ఎస్సై లచ్చన్న, సిబ్బందిలతో కలిసి, బోయపల్లి బోర్డు వద్ద మంచిర్యాల వైపు వస్తున్న కారు, బొలేరా ట్రాలీ వాహనం ఆపి వారిని తనిఖి చేయగా బొలేరా ట్రాలి వాహనంలో పైన వడ్ల బస్తాలు వేసుకొని వాటి క్రింద సుమారు 10,00,000రూ॥ల విలువైన 5 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత (బిటి-3) నకిలీ విత్తనాలు గుర్తించడం జరిగిందని తెలిపారు. అనంతరం వారిని విచారించగ వారి పేర్లు శ్రీరాముల నవీన్, ఒడ్నాల రాకేష్, మోర్ల వెంకట స్వామి అని అట్టి పత్తి విత్తనాలు కొడిపాక రంజిత్, గాండ్ల మహేష్, రెచినా, తాండూర్ అనే వ్యక్తులు వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి అమాయకపు రైతులకు ఎక్కువ ధరకు అమ్ముట కొరకై తీసుకువెళ్తున్నానని తెలిపారు. ఇట్టి వ్యక్తులపై సెక్షన్.420 ఐపిసి.19 విత్తన చట్టం 15(1) ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ ఆక్ట్ ప్రకారం కేసే నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

### -నిందితుల వివరాలు

10 శ్రీరాముల నవీన్, తండ్రి: రామన్న, వయస్సు 28సం॥లు, ఓ.సి.పి. డ్రైవర్, గ్రామం: రేచిని, తాండూర్:మండలం

వాహనం నం. టిఎస్ 20టి 7350

2) ఒడ్నాల రాకేష్, తండ్రి: మోహన్ రావు, వయస్సు:34 సం॥లు మున్నూర్ కాపు, వృత్తి: వ్యవసాయం, గ్రామం: కొమురవెల్లి, రెబ్బెన మండలం

3) మోర్ల వెంకటస్వామి, తండ్రి:పోచుమేరా, వయస్సు: 23సం॥లు, వృత్తి: వ్యవసాయం, గ్రామం: భీమిని

### -పరారీలో ఉన్న నింధితులు

4) కోడిపాక రం.ఇత్, రెచిన్ తాండూర్

5)గాండ్ల మహేష్, రెచిని, తాండూర్

తదుపరి విచారణ నిమిత్తం నకిలీ పత్తి గింజలను సరఫరా చేయడానికి ఉపయోగించిన బోలేరా ట్రాలీ ఎస్కార్ట్‌గా ఉపయోగించిన కారులను, నకిలీ(బిటి) పత్తి విత్తనాలను స్వాధీన పర్చుకొని, స్వాదిన పర్చుకున్న వాటిని, నిందితులను తాండూర్ పోలీస్ వారికి అప్పగించడం జరిగింది. ఏదైనా సమాచారం ఉంటే వెంటేనే టాస్క్ ఫోర్స్ వారికి తెలియజేయాలని వారు కోరారు.

మంచిర్యాల వార్త



## సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### -సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ



నస్పూర్, ప్రభాతవార్త

చెన్నూర్ పట్టణంలోని చెన్నూర్-2 ఇంక్లైన్ గని ఆవరణలో నిర్మిస్తున్న 11 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ అన్నారు. శనివారం శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్, ఏరియా అధికారులతో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ మాట్లాడుతూ సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను ఏడాది మే నెలలోగా పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి చేయాలని, సోలార్ పవర్ ప్లాంట్ నుండి కిష్టాపూర్ సబ్‌స్టేషన్ వరకు విద్యుత్ లైన్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రమేష్, డిజియం (సివిల్) శివ రావు, ఎస్టేట్స్ ఆఫీసర్ వరలక్ష్మి, ఎస్ఈ (ఏరియా వర్క్‌షాప్) సతీష్ చక్రవర్తి, ఐటి సీనియర్ ప్రోగ్రామర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో నీల్వాయి పోలీసుల ఆకస్మిక తనిఖీలు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జైపూర్ ఏసిపి నరేందర్ పర్యవేక్షణలో చెన్నూర్ రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో నీల్వాయి ఎస్సై నరేష్ తన పోలీసు సిబ్బందితో టిఎస్ఎస్‌పి సిబ్బందితో కలిసి పోలీస్ స్టేసన్ పరిధిలోని నాగారం ఫారెస్టు రోడ్ గుండా (అర్ ఓ పి) కండక్ట్ చేసి, మంగణపల్లి, నాగారం, బేమనపల్లి గ్రామల పరిధిలోని బ్రిడ్జ్, కల్వర్ట్‌లను, పెర్రీ పాయింట్‌లను అనుమానిత ప్రదేశాలలో తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా నీల్వాయి ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ నీట్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు (అర్ఓపి) ఏరియా డామినేషన్ నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా మీ నివాస ప్రాంతాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించినట్లయితే స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు.

## పియం శ్రీ పథకానికి రెండు పాఠశాలల ఎంపిక

జన్నారం, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పియం శ్రీ పథకానికి జన్నారం మండలంలో రెండు ప్రభుత్వ పాఠశాలలు ఎంపికైనట్లు మండల విద్యాధికారి ఎన్ విజయ్ కుమార్ తెలిపారు. జన్నారం మండల కేంద్రములోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, అలాగే తిమ్మాపూర్ గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల ఎంపికయ్యాయని అన్నారు. త్వరలోనే మండల కేంద్రానికి ఈ పథకానికి సంబంధించిన అధికారులు వచ్చి ఎంపిక అయిన పాఠశాలలను పరిశీలిస్తారని, ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుండి పాఠశాలకు రెండు కోట్ల రూపాయల చొప్పున నిధులు వస్తాయని, దీంతో పాఠశాలలో పూర్తిగా డిజిటలైజేషన్ పాఠశాలలు అవుతాయని ఆయన వివరించారు.

## మానసిక క్షోభకు గురై ఆత్మహత్య

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త తిమ్మాపూర్‌లో నివాసముంటున్న మలుబాక జ్యోష్నా రాణి, వయస్సు 45, అనారోగ్యం కారణంగా మానసిక క్షోబకు గురై జీవితం మీద విరక్తి చెంది శనివారం ఉదయం ఎవరూ లేని సమయంలో తన సొంత ఇంట్లో సీలింగ్ ప్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గత నాలుగు, ఐదు సంవత్సరాల నుండి మతి స్థిమితం ఆరోగ్యం బాగాలేక, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స చేయించేవారు ప్రస్తుతం మందులు వాడుతున్నట్లు తెలిపారు. ఆమె తండ్రి ముప్పిడి రాజయ్య ఇచ్చిన పిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రజిత తెలిపారు.

## యువత దేశ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలి

మంచిర్యాల, ప్రభాతవార్త




భారతదేశ నిర్మాణం సస్తి రాభివృద్ధిలో యువత ఉత్సాహంగా భాగ స్వామ్యులు కావాలని ఇండియన్ ఆర్మీ విశ్రాం త కల్నల్, ఇక్ఫాయ్ యూని వర్సిటి నాగా లాండ్ ఛాన్సలర్ డా.వి.ఆర్.కె ప్రసాద్ పోటీ పరీక్షల అభ్యర్థులకు సూచించారు. శనివారం రాత్రి వరకు మంచిర్యాలలోని విన్నర్స్ ఐకాన్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో జరిగిన పోటీ పరిక్షల అభ్యర్థుల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై "జాతి నిర్మాణంలో యువత పాత్ర" అంశంలో అవగాహన కల్పించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పర్యావరణవెత్త, గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ "పోటీ పరీక్షల్లో విజయ సాధన" అంశంపై ప్రసంగించారు. పలు మెళుకువలు తెలిపారు. అనంతరం భారత రాజ్యాంగం 51 ఏ,జీ ప్రకారం ప్రతి పౌరుడు పర్యావరణాన్ని వినియోగించుకోవాలి. భావితరం కోసం సంరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ డైరెక్టర్లు సంపత్, నాగరాజు, బద్రి శ్రీనివాస్, వేణు, సమ్మయ్య, రమేష్, శివరాం, సుధాకర్ వందకు పైగా పలు పోటి పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రారంభోత్సవానికి ఆహ్వాన పత్రిక

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



కనక దుర్గ కాలనీలో నూతనంగా నిర్మితమై శ్రీ రాజా రాజేశ్వర ఆలయం ఈ నెల 14న ప్రారంభం కానున్న సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించేందుకు శనివారం హైదరాబాద్‌లోని తన స్వగృహనికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందజేసిన పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య. ఈ కార్యక్రమంలో నందిపేట సదానందం, సుంకరి రాజేశం పాల్గొన్నారు.

## శివభక్తుల పాదయాత్ర

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త



శివమాల భక్తుల గురు స్వామి అక్కల మల్లేశ్వర స్వామి ఆధ్వర్యంలో గూడెం శ్రీ మహాలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం అనంతరం గోదావరి వరకు స్థానిక శివ స్వాములు పాదయాత్రగా వెళ్ళారు. శివరాత్రి పర్వదినం వస్తున్న సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వరకు పాదయాత్ర కొనసాగుతుందని గురు స్వామి తెలిపారు.

## హమారా ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలి

<u>నిర్మల్, ప్రభాతవార్త :</u>



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై పీడీయాక్ట్ కేసుపెట్టి కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నాయకులు నిర్మల్ సీఐ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. భారత దేశంలో సమ సమాజాన్ని స్థాపిం చిన మహానేత, ఈ దేశ ప్రజలందరినీ భారత రాజ్యాంగం రూపంలో రక్షిస్తున్న దళిత,బహుజన దేవున్ని రెచ్చగొట్టేలా మాట్లాడిన ఈ దేశద్రోహిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి పరిణామాలు మళ్లీ జరుగకుండా చూడాలని వారు ఫిర్యాదులో కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నేతలు డి.రాములు, బేర పరమేశ్వర్, తిరుమల గంగన్న, వి.ప్రభాకర్, సాకెటి లస్మన్న, అశోక్, మొయినొద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో పండిత్ ధీన్‌దయాల్ వర్ధంతి వేడుకలు

<u>నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :</u>



నిర్మల్ పట్టణంలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో శనివారం రోజు బీజేపీ సిద్దాంతకర్త పండిట్ ధీన్‌దయాల్ ఉపాధ్యాయ వర్ధంతిని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా బీజేపీ రాష్ట్ర నాయ కుడు, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్ మాట్లాడుతూ జన సంఘం నుంచి ఈనాటి బీజేపీ వరకు ధీన్‌దయాల్‌జీ చూపిన మార్గంలో లక్షల మంది కార్యకర్తలు ఈరోజు పనిచేయడం జరుగుతుందని, అంత్యోదయ అనే పథకాన్ని ఆయన ఆ రోజుల్లోనే ప్రారంభించడం జరిగిందన్నారు.దాంట్లో భాగంగానే ప్రధాని నరేంద్రమోడీ అంత్యోదయ పథకాన్ని తెచ్చి చిట్టచివరి వర్గాలకు దేశంలో ఉన్న అన్నిరకాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా కృషి చేయడం జరుగుతుంది. ఏకాత్మత మానవతావాదం అనే సిద్దాంతాన్ని తీసుకువచ్చి దేశంలో కార్యకర్తలు అందరినీ సన్మార్గంలో నడిపిస్తూ ఆయన ఇచ్చినటువంటి స్ఫూర్తి ఈనాటి కార్యకర్తలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్, జిల్లా కార్యదర్శి గాదె విలాస్,పట్టణ ప్రధాన కార్యదర్శిలు అల్లంభాస్కర్, ఉపాధ్యక్షులు మూడారపు దిలీప్, రాజు, బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తోట సత్యనారాయణ, అయ్యన్నగారి రాజేంధర్‌లు పాల్గొన్నారు.

## జామ్ గురుకుల స్కూల్‌లో తల్లితండ్రుల సమావేశం

<u>సారంగాపూర్, ప్రభాతవార్త :</u>



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం జామ్ సాంఘీక గురుకుల పాఠశాలలో శనివారం రోజు తల్లి తండ్రులకు మీటింగ్ నిర్వహించడం జరిగింది. పాక్‌పట్ల గ్రామానికి చెందిన జామ్ గురుకుల విద్యార్థిని మహిత ఇటీవల మృతిచెందడంతో పాప ఆత్మకుశాంతి చేకూర్చాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఇక్కడ ఉన్నటువంటి సమస్యలను తల్లితండ్రులు ప్రిన్సిపాల్ రామకళ్యాణికి విన్నవించడం జరిగింది. బాత్‌రూమ్‌లు సరిపోవడం లేదని, మురికి కాలువలు,తాగునీరు లేకపోవడంతో పిల్లలు అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నారని, తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటి అధ్యక్షులు దరువు భోజన్న, ఉపాధ్యక్షులు గౌతం, ప్రభాకర్, రాము, గణేష్, శ్రీనివాస్‌చారి, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి

<u>ఆదిలాబాద్, ప్రభాతవార్త:</u>

తలమడుగు మండల కేంద్రంలో గల సబ్ స్టేషన్ కార్యాలయం ఎదుట ఈనెల 13వ తేదీన వినియోగదారుల పరిష్కారం వేదికను నిర్వహిస్తున్నట్లు తలమడుగు విద్యుత్ శాఖ అధికారి సతీష్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి తలమడుగు, తాంసి, భీంపూర్ మండలాల వినియోగదారులు వారి యొక్క విద్యుత్ బిల్లులు, ఇతర విద్యుత్ సమస్యలు ఉంటే పరిష్కరించుకోవడానికి గొప్ప అవకాశమని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె. ఈశ్వరయ్య, చైర్మన్ సీజీఆర్‌ఎఫ్ -2,నిజామాబాద్ బి. అశోక్, టెక్నికల్ నెంబర్ ఎల్. కిషన్, ఫైనాన్స్ నెంబర్ ఎస్ భూమారెడ్డి హాజరు కానున్నారు. వినియోగదారులు వారి

## సమస్యల పరిష్కారానికై జర్నలిస్టుల పోరుబాట

<u>ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :</u>



జిల్లాలోని దీర్ఘకాలికంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా శాఖ నిర్ణయించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ స్పష్టం చేశారు. శనివరాం ఏర్పాటు చేసిన విలేకరలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు అనేక సమస్యలతో సతమతమవుతున్నప్పటికి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని సమస్యల పరిష్కారం కొరకు పోరాడేందుకు ఇటీవల జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయంను అనుసరించి ఆందోళన కార్యక్రమాన్ని ఖరారు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని మండల స్థాయి నుండి జిల్లా స్థాయి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ప్రకటించిన మూడు లక్షల రూపాయల పథకంలో జర్నలిస్టులకు మొదటి విడత ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు సీఎం కేసిఆర్ గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దశల వారిగా పోరాటంలో భాగంగా ఫిబ్రవరి 13న మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయ వద్ద ధర్నాలు నిర్వహించి వినతిపత్రాలు సమర్పఇంచాలని పిలుపునిచ్చారు. రెండవ దఫాలో ఫిబ్రవరి 22న రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు నిర్వహించి ఆర్డీవోలకు వినతిపత్రాలు సమర్పించాలని సూచించారు. మూడవ దశ ఆందోళన కార్యక్రమంలో భాగంగా మార్చి 6న జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు ఎస్ వేణుగోపాల్, జిల్లా అక్రిడేషన్ కమిటి మెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే(ఐజేయు)జిల్లా ఉపాధ్యాక్షుడు కృష్ణం రాజు, సంఘం నాయకులు మేకల శ్రీనివాస్, సురేష్ చారి, రాందాస్, మిలిన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

<u>నేరడిగొండ, ప్రభాతవార్త:</u>



మండల కేంద్రంలోని శక్తి కేంద్రాల వారీగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోథ్ నియోజక వర్గ ఇన్‌చార్జి ప్రభారి, కొంగ సత్యనారాయణ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసు కెళ్లడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత వాగ్ధానాలతో, ప్రజల్ని మోసం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అంతమొందించాలన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడమే ధ్యేయంగా ప్రజలకు తెలిసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ సూర్య కాంత్ గిట్టే, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడే మానాజీ, మండల ఇన్‌చార్జి మాదవ్ రావు అమ్టే, మండల కన్వీనర్ సోషయహిరసింగ్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి సబ్లె సంతోష్, సబ్లె రామ్‌సింగ్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, జిల్లా నాయకులు జీఆర్ కుర్మే, బక్రె లక్ష్మణ్, డాక్టర్ రాములు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల సామాగ్రి పంపిణి

<u>ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :</u>

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 15వ తేదీ నుండి ప్రారంభమయ్యే ప్రాక్టికల్ పరీక్షలకు సమాధాన పత్రాలు పంపిణి ప్రారంభించినట్లు శనివారం జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల నిర్వహణకు కావల్సిన మెయిన్ సమాధాన పత్రాలు, అడిషనల్ షీట్లు, ఎథిక్స్, ఎన్విరాన్ మెంటల్ పరీక్షల సామాగ్రిని ఇంటర్ విద్య కార్యాలయం నుండి పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాళ్లు హాల్ టికెట్లు, బ్యాచ్ వారిగా లిస్టులు డౌన్‌లోడ్ చేసుకొని విద్యార్థులకు తేదీల వారిగా వివరాలు తెలియజేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జనరల్ 20 కేంద్రాలు, ఒకేషనల్ 11 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జనరల్ విద్యార్థులు 2713, ఒకేషనల్ 1463 మంది విద్యార్థులు మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఈనెల 13న చీఫ్ సూపరింటెండెంట్లు, నిర్వాహకులకు శిక్షణ నిర్వహించి పరీక్షల సామాగ్రి అందజేయనున్నట్లు తెలిపారు. అన్ని కళాశాల ప్రిన్సిపాళ్ల సకాలంలో విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని కోరారు.

# నిర్మల్ వార్త

## ముందస్తు అరెస్ట్ సరికాదు

<u>ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:</u>



వడ్డెరాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి వెళ్లనివ్వకుండా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం సరికాదని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు గోవింద్ అన్నారు. రాష్ట్రంలో ఉన్న వడ్డెరలను ఎస్టీలో చేర్చాలని అసెంబ్లీ తీర్మాణం చేసి కేంద్రానికి పంపించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలు మల్లు అసెంబ్లీ ముట్టడి చేపట్టిన పిలుపులో భాగంగా శనివారం బయుల్దేరిన వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు గోవింద్‌తో పాటు లీడర్లను స్టేషన్‌లకు తరలించారు. ఇందులో వడ్డెర సంఘం నాయకులు మారుతి, దేవకతి ఎల్లప్ప పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపిపి

<u>సారంగాపూర్, ప్రభాతవార్త :</u>



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని అలూర్ గ్రామంలో శనివారం రోజు సీసీ రోడ్డు పనులను ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా గ్రామంలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో మరింత గ్రామ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, 25 లక్షల ఎన్‌ఆర్‌ఈజీయస్ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి స్థానిక సర్పంచ్ దండు రాధా, సాయికృష్ణ, ఉప సర్పంచ్ లోలం రాజేశ్వర్, వైస్ ఎంపిపి పతాని రాధ, ఫ్యాక్స్ చైర్మెన్ మాణిక్‌రెడ్డి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలకు నిరసనగా రైతుల రాస్తారోకో

<u>ముధోల్, ప్రభాతవార్త :</u>



విద్యుత్ కోతలకు నిరసనగా తానూర్ మండలంలోని బేల్‌తరోడా విద్యుత్ సబ్‌స్టేషన్‌ను శనివారం రోజు రైతులు ముట్టడించి భైంసా-నాందేడ్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. తెలంగాణ ప్రభుత్వం 24 గంటలు విద్యుత్ అందిస్తామని చెప్పి ఇప్పుడు రైతుల ఉసురు పోసుకుంటున్నారన్నారు. విద్యుత్‌లేక పంటలకు నీరు పెట్టక పంటలు ఎండుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 24 గంటలు విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థి దశ నుండే సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహన కల్పించి చైతన్య పరచడమే సైబర్ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం అందులో భాగంగా విద్యార్థి దశలోనే చిన్నారులకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించడంలో భాగంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ తెలంగాణ పోలీస్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఆధ్వర్యంలో జిల్లాలలో 60 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నుండి 240 మంది విద్యార్థులకు, 120 మంది ఉపాధ్యాయులకు సైబర్ భద్రతపై శిక్షణతో పాటు సైబర్ నేరాలపై అవగాహన, నివారణకు శిక్షణ అందజేయడం తీసుకోవడం జరుగుతుంది. ప్రస్తుత కాలంలో వాట్స్ ఆప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు. కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలని అన్నారు. సైబర్ కాంగ్రెస్‌లో నేర్చుకున్న విషయాల్ని అంబాసిడర్లు తోటి విద్యార్థులకు, తల్లిదండ్రులకు, సమాజానికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు మాత్రమే కాదు, అందరికీ అవగాహన తప్పనిసరి అని ఎస్పీ అన్నారు. ప్రస్తుత రోజుల్లో టెక్నాలజీ పెరుగుతున్న కొద్ది సైబర్ నేరాల సంఖ్య పెరుగుతోందని, ముఖ్యంగా ప్రజలు ఈ సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని అన్నారు.





## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జగిత్యాల జిల్లా ఎస్పి భాస్కర్



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని శనివారం జగిత్యాల జిల్లా ఎస్పి భాస్కర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కు ఆలయ అర్చకులు స్వాగతించి ఆలయంలో శ్రీ స్వామివారి సన్నిధీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి తీర్ధ ప్రసాదాలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిఎస్పి ప్రకాష్, మల్యాల సిఐ రమణమూర్తి, మల్యాల ఎస్ఐ మంద చిరంజీవి, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 1617 కేసుల కొట్టివేత

**- జిల్లా ప్రిన్సిపల్ జడ్జి జి.నీలిమ**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాజీ మార్గమే రాజ మార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు జి.నీలిమ అన్నారు. జిల్లా కోర్టులో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ 2018 వరకు 11184 కేసులు ఉండగా అందులో 1039 రాజుకి అనుకూలంగా ఉన్నట్లు గుర్తించి వారికి నోటీసులు పంపామని శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 1617 కేసులలో కక్షి దారులు రాజిపడగా ఆ కేసులను పరిష్కరించి కొట్టివేసినట్లు తెలిపారు. ఇందులో 23 సివిల్ కేసులు కాగా 1594 క్రిమినల్ కేసులు, 9 ఎంఒపి కేసులు ఉన్నట్లు తెలిపారు. కోపంలో చిన్న చిన్న నేరాలు చేసి కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన కాలం, డబ్బు వృధా చేసుకుంటున్నారని, ఇలాంటి వారు లోక్ అదాలత్‌లో రాజీ పడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కె.ప్రసాద్, న్యాయమూర్తులు జితేంధర్, నిహారిక, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలకు సింగరేణి శ్రీకారం

**- ఉద్యోగులకు, ప్రభావిత గ్రామల్లో శిబిరాలు..డైరెక్టర్ బలరాం**

**రామగిరి,ఫి బ్రవరి11,ప్రభాతవార్త:** ఖర్చుకు వెనకాడుగు వేయకుండా సింగరేణి సంస్థ మల్టీ స్పెషాలిటీ వైద్యసేవలకు శ్రీకారం చుట్టి సంస్థలోని ఉద్యోగులతో పాటు సింగరేణి ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలతో సేవలు చేయడంకు శ్రీకారం చుట్టిందని సంస్థ ఫైనాన్స్, పా, డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ శనివారం పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్ళితే శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లోని ఉద్యోగుల, అధికారుల, అవుట్‌సోర్సి ంగ్ సిబ్బంది కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని పరిశిలించిన ఆయన ముందుగా వైద్య పరీక్షలను చేయించుకున్నారు. ఈసందర్భంగా సింగరేణి భవన్ సింగరేణి ప్రాంతానికి దూరంగా ఉండటం వల్ల ఇక్కడి ఉద్యోగులకు సౌకర్యం కోసం ఇటువంటి ప్రత్యేక శిబిరాలను గతంలో అనేకసార్లు ఏర్పాటు చేశామన్నారు. ఇకపై కూడా అవసరమైన క్యాంపులు నిర్వహించడంకు చర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈశిబిరంలో ఉద్యోగులు, అధికారులు, అవుట్‌సోర్సి ంగ్ సిబ్బంది ఉచిత క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు. ఈక్రమంలో వివిధ పరీక్షల అనంతరం అవసరమైన వారికి సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలకు వైద్యనిపుణులు సిఫార్సు చేశారు. ఈక్యాక్రమంలో పలువురు అధికారులున్నారు.




## కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం ట్రస్మా ఆధ్వర్యంలో పద్మనాయక కళ్యాణ మండపంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు ఎస్పి అఖిల్ మహాజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పదవ తరగతిలో మంచి మార్కులు సాధించుకోవాలని జీవితానికి తోలి మెట్టు అని అన్నారు. విద్యార్థులు చెడు వెసనాలకు అలవాటు పడకుండా చదువుపై న దృష్టి పెట్టాలని అన్నారు. పరిక్షల సమయంలో ఎక్కువగా బుక్స్ చదవాలని అన్నారు. ఫోన్స్, టివిలు, ఇన్స్టగ్రాం లాంటిపై మక్కువ చూపకుడాదని అన్నారు. ఉన్నత శిఖరాలు అధిరో హించడానికి క్రమ శిక్షణాతో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. నిర్దిశిత లక్ష్యాలను ఎంచు కోవాలని అన్నారు. పదవ తరగతిలో మంచి పలితాలు సాధించి తల్లి దండ్రులు పేరుతో ఉపాధ్యా యిలకు మంచి పేరు తీసుకరావలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి చిరంజీవి, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, చిలుక కిరణ్, జగన్ గౌడ్, రాజిరెడ్డి పాల్గొన్నారు.




## జిల్లా కలెక్టరేట్‌కు సమాచార కమీషన్ తాఖీదులు

**- ఒకే ఫిర్యాదుదారునిచే 8 నోటీసులు - త్వరలో రానున్న మరో 8 తాఖీదులు**
**- ఈనెల 16న సమాచార కమీషన్ ముందు హాజరు కావాలి**
**- కలెక్టరేట్ అధికారులకు ఆదేశాలు**
**- ఉన్నతాధికారులకు చుట్టుకుంటున్న బుగ్గారం జిపి నిధుల దుర్వినియోగం**




**బుగ్గారం,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ హైదరాబాద్ నుండి జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌కు తాఖీదులు జారీ అయ్యాయి. చుక్క గంగారెడ్డి అనే ఒకే ఒక్క ఫిర్యాదుదారునిచే జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజా సమాచార అధికారికి ఒకే సారి ఎనిమిది నోటీసులు జారీ కావడం అధికారులను కలవరపెడుతోంది. ఈనెల 16న ఉదయం 10.00 గంటలకు సంబంధిత రికార్డుల సమాచారంతో సహా హైదరాబాద్‌లోని సమాచార కమీషన్ ముందు హాజరుకావలని ఆ నోటీసుల ద్వారా ఆదేశించారు. బుగ్గారం గ్రామ పంచాయతీలో జరిగిన భారీ నిధుల దుర్వినియోగం విషయంలో ఫిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డి దాఖలు చేసిన 16 అప్పీళ్లలో కేసులు నమోదు చేసిన తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ మొదటగా ఈ ఎనిమిది కేసులకు సంబంధించిన నోటీసులు ఇంకా జారీ కావాల్సి ఉన్నట్టు సమాచారం. గ్రామ, మండల అధికారులే కాకుండా జిల్లా ఉన్నతాధికారులు కూడా రాజకీయ ఒత్తిళ్లకు బలై కోరిన సమాచారం ఫిర్యాదు దారుడు చుక్క గంగారెడ్డికి ఇవ్వకుండా ఆపి, సమాచార హక్కు చట్టాన్ని కూడా ఉల్లంఘించినందులకే ఈ కేసులు నమోదయ్యాయని ప్రజలు ముచ్చటించుకుంటున్నారు. గతంలో కూడా బుగ్గారం జిపి నిధుల దుర్వినియోగం విషయంలో సమాచార కమీషన్ పంచాయతీ అధికారులకు మూడు ఆర్డర్లు కూడా జారీ చేసిన సంగతి తెలిసిందే. అంతే కాకుండా అధికారులు, ఉన్నతాధికారులు అవినీతికి పాల్పడి, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి బుగ్గారం జిపి నిధుల దుర్వినియోగం కాస్త అధికారుల, ఉన్నతాధికారుల మెడకు ఉచ్చుగా బిగుస్తోంది. ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారుల మీద లోకాయుక్తలో కూడా కేసులు నమోదు అయ్యాయి. బుగ్గారం పంచాయతీలో జరిగిన భారీ నిధుల దుర్వినియోగం ఇంకా ఎంత దూరం పోతుందో చివరకు ఎవరి మెడకు చుట్టుకుంటుందో ఎవరని బలిగొంటుందో కాస్త వేచిచూడాల్సిందే.

## పర్మిషన్ లేకుండా ప్రాక్టిస్ చేస్తే క్రిమినల్ కేసులు

**- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం అడితే చర్యలు - నిమ్మపల్లిలో ఆర్ఎంపీ హాస్పిటల్ సీజ్**
**- జిల్లా ఆరోగ్యశాఖ వైద్యాధికారి సుమన్ మోహన్‌రావు**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతులు లేకుండా పల్లెలో ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రాక్టిస్ చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారి సుమన ్మోహన్‌రావు అన్నారు. శనివారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని ఆర్ఎంపీగా ప్రాక్టిస్ చేస్తున్న చేపూరి ప్రసాద్ హాస్పిటల్ ఆయన సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండాపూర్ గ్రామ పరిధిలో ఉన్న హనుమాన్ తండాకు చెందిన లకావత్ తిరుపతి మృతికి చేపూరి ప్రసాద్ వైద్యం చేయడం వల్ల అని కుటుంబ సభ్యులు ఆరోపించడంతో చికిత్స చేస్తున్న హాస్పిటల్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రాక్టిస్‌కు తప్పని సరిగా వైద్య, ఆరోగ్యశాఖ నుంచి పర్మిషన్ తీసుకోని వైద్యం చేయాలన్నారు. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మండల వైద్యాధికారి వేణుమాధవ్, సూపర్‌వైజర్ రశీద్, ఆశ వర్కర్లు ఉన్నారు.

